# హోలీ పండుగ శుభాకాంక్షలు

**- మంత్రి దామోదర్ రాజనర్సింహ**



అందోల్ మార్చి 3 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)రంగుల పండుగ హోలీ సందర్భంగా మంగళవారం అందోల్ నియోజకవర్గం ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ,శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పవిత్ర పండుగ మన సమాజంలో ఐక్యత, సోదరభావం,సామరస్యాన్ని మరింత బలపరచాలని ఆకాంక్షిస్తూ,హోలీ రంగుల్లా ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం , ఐశ్వర్యం నిండాలని ఆయన అన్నారు.మన రాష్ట్రం శాంతి, అభివృద్ధి, సౌభాగ్య మార్గంలో మరింత ముందుకు సాగాలని మనసారా కోరుకున్నారు.




ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

బుధవారం 04-03-2026 పేజీలు : 16


**యువజన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు హఠాత్ మరణం..**

# కొత్తగట్టులో విషాదం



విజన్ ఆంధ్ర: శంకరపట్నం: యువజన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు హఠాత్ మరణం చెందిన ఘటన మంగళవారం తెల్లవారుజామున కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, కొత్తగట్టు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగట్టు గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న యువకుడు ఎడ్ల రాజు హఠాత్ మరణం చెందడం చాలా బాధాకరమని, రాజు మృతితో కొత్తగట్టు గ్రామంలో విషాద చేయాలని. రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు. యువజన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి గ్రామ శాఖ అధ్యక్షులు తాడిచర్ల తిరుపతి, శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఎడ్ల శివ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు ఘన నివాళి అర్పించి ఆయన ఆత్మ శాంతి చేకూరాలని, రాజు కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని, ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.


## జిల్లా కేంద్రాల్లో ఒక రోజు

# శిక్షణ కార్యక్రమం

## ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచనలు, ఆదేశాలు...

సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు., మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు.

99 రోజుల “ ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక” కార్యక్రమానికి సంబంధించిన ప్రధాన అంశాలను ముఖ్యమంత్రికి వివరిస్తున్న ఉన్నతాధికారులు.



కలెక్టర్ల సదస్సులో గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి సూచనలు, ఆదేశాలు...

99 రోజుల కార్యక్రమాల్లో వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లను భాగస్వాములను చేయాలి...


12 పేజీలో...


# కరీంనగర్ జిల్లా గొప్ప అవకాశం కల్పించింది..

**కన్న ఊరు లాగే కరీంనగర్ ను మర్చిపోలేను..**

**అధికారుల సహకారంతోనే జిల్లా సమగ్ర అభివృద్ధికి శక్తియుక్తుల కృషి చేశా..**

**వీడ్కోలు సమావేశంలో పూర్వ కలెక్టర్ పమేలా సత్పతి**

**జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ఘన సన్మానం..**


2 పేజీలో...


# గజ్వేల్‌లో ఘనంగా హోలీ సంబరాలు




11 పేజీలో...


# మస్తిష్కంపై మత్తు పదార్థం


12 పేజీలో...



# ఉప సర్పంచ్ నిజం సర్కార్ తండ్రి మృతి పట్ల సంతాపం - గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 03 మార్చి 2026: కల్వకుర్తి మండలం మార్చర్ల గ్రామ ఉప సర్పంచ్ నిజం సర్కార్ తండ్రి నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత విషాదకరమని గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యంతో కలిసి వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ అకాల మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ అకాల మరణం చాలా బాధాకరం. కుటుంబానికి మా పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్చల సర్పంచ్ కృష్ణ రెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ ఉప మండల ప్రజాప్రతినిధి అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ మండల ప్రాదేశిక సభ్యుడు కదల సంతోష్ మల్లేష్, నారాయణపూర్ మాజీ సర్పంచ్ అంజి నాయక్, వార్డు సభ్యులు ఆనంద్, బాలరాజు, మల్లేష్, నరేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు లింగం, రమేష్, కిషోర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో వైభవంగా 38వ గిరిప్రదక్షిణ మార్మోగిన రామనామ స్మరణ

మల్యాల. మార్చి 03( విజన్ ఆంధ్ర) : మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామ పరిధిలోని కొండగట్టు అంజన్న సన్నిధిలో మంగళవారం 38వ గిరిప్రదక్షిణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి కొండ చుట్టూ గిరిప్రదక్షిణ చేశారు. గిరిప్రదక్షిణ పొడవునా భక్తులు శ్రీరామ నామస్మరణతో కొండను మారుమోగించారు. హనుమాన్ చాలీసా పారాయణాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్నప్పటికీ, ఉదయం 6 గంటల నుండే భక్తులు తమ ప్రదక్షిణలను ప్రారంభించారు. సుమారు 8 వేల మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. గిరిప్రదక్షిణ నిర్వాహకులు సురేష్ ఆత్మారాం మాట్లాడుతూ భక్తులంతా ఒక సైనికుల్లా తయారై దేశ రక్షణకు, ధర్మ రక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, మరియు స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.



# కరీంనగర్ జిల్లా గొప్ప అవకాశం కల్పించింది..

## కన్న ఊరు లాగే కరీంనగర్ ను మర్చిపోలేను..

## అధికారుల సహకారంతోనే జిల్లా సమగ్ర అభివృద్ధికి శక్తియుక్తుల కృషి చేశా..

## వీడ్కోలు సమావేశంలో పూర్వ కలెక్టర్ పమేలా సత్పతి

## జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ఘన సన్మానం..

కరీంనగర్, విజన్ ఆంధ్ర.. జిల్లా కలెక్టర్గా అభివృద్ధి చేసే గొప్ప అవకాశాన్ని కరీంనగర్ ఇచ్చిందని

కన్న ఊరు లాగా ప్రజలంతా అక్కున చేర్చుకోవడం జీవితంలో మర్చిపోలేనని కరీంనగర్ పూర్వ కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు...కరీంనగర్ లోని జింకల పార్కులో సోమవారం రాత్రి జిల్లా అధికారుల ఆధ్వర్యంలో కరీంనగర్ పూర్వ కలెక్టర్ పమేలా సత్పతికి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల జిల్లా అధికారులు టీఎన్జీవో టీజీవో తాసిల్దారులు ఎంపీడీవోలు అధికారులందరూ పూర్వ కలెక్టర్ పమేలా సత్పతి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భావోద్వేగ పూరితంగా ప్రసంగించారు. రెండు సంవత్సరాల నాలుగు నెలలపాటు కరీంనగర్ జిల్లా కలెక్టర్గా పనిచేయడం గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. జిల్లా అధికారులు అధికారులు కిందిస్థాయి సిబ్బంది సహకారంతో తన శాయశక్తుల సమగ్ర అభివృద్ధికి కృషి చేశామని పేర్కొన్నారు. ఇందులో అందరి సహకారం ఎల్లవేళలా మరువలేనని పేర్కొన్నారు. కన్న ఊరు కోరాపూట్ తర్వాత జీవితంలో ఎప్పటికీ కరీంనగర్ జిల్లాను మరిచిపోలేని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కన్న తల్లి లాగా అక్కున చేర్చుకుందని తెలిపారు. జిల్లా ఎంతో నేర్పిందని చెప్పారు. సిపి గౌష్ ఆలం తో పాటు జిల్లా అధికారులు అందరూ అభివృద్ధిలో తన వంతు సహకారం అందించారని వారి సహకారంతోనే జిల్లాను అన్ని రంగాల్లో తీర్చిదిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపి గౌష్ ఆలం అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే లక్ష్మికిరణ్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు అన్ని విభాగాల జిల్లా అధికారులు టీఎన్జీవో టీజీవో సంఘాల ప్రతినిధులు ఎంపీడీవోలు తహసీల్దారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# రేటు ఉన్నా తర్బూజ రైతుకు లాభం లేదు...

## దిగుబడి పడిపోవడంతో లక్షల నష్టం

మర్పల్లి మార్చ్ 03 (విజన్ ఆంధ్ర) వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో తర్బూజ (వాటర్ మిలన్) పంటలు సాగు చేసిన రైతులు ఈ సారి తీవ్ర నిరాశకు గురవుతున్నారు. మార్కెట్లో ధరలు అనుకూలంగా ఉన్నప్పటికీ పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోవడంతో రైతులకు లాభం దక్కడం లేదని మర్పల్లి గ్రామానికి చెందిన జాఫర్ అనే రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత సంవత్సరం ఒక రైతు సుమారు 30 టన్నుల తర్బూజ పంటను విక్రయించగా, ఈ సారి అదే స్థలంలో సాగు చేసినప్పటికీ సగం దిగుబడి కూడా రాలేదని తెలిపారు. ప్రస్తుతం 10 నుండి 12 టన్నులు కూడా వచ్చే పరిస్థితి లేదని చెబుతున్నారు.

ఈ ఏడాది వాతావరణ మార్పులు, వైరస్ ప్రభావం, పంటపై వచ్చిన రోగాలు కారణంగా తర్బూజ కాయలు సరిగా పెరగలేదని రైతులు పేర్కొన్నారు. పైగా కాయల నాణ్యత తగ్గడంతో కొంత పంట మార్కెట్కు పనికిరాకుండా పోయిందని తెలిపారు.

ప్రస్తుతం టన్నుకు రూ.15,000 నుండి రూ.18,000 వరకు ధర ఉన్నప్పటికీ, దిగుబడి తక్కువగా ఉండటంతో లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. పెట్టుబడులు పెరిగి, ఆదాయం తగ్గిపోవడంతో తిరిగి సాగు చేయాలన్నా ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేదని చెబుతున్నారు.

మరోవైపు, దళారులు టన్నుకు అదనంగా రూ.200 నుండి రూ.500 వరకు కమీషన్ తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.



ప్రభుత్వం స్పందించి నష్టపోయిన తర్బూజ రైతులకు ప్రత్యేక పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

# 6వ వార్డులో ఘనంగా హోలీ పండుగ సంబరాలు

గజ్వేల్, 03 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 6 వ వార్డ్ లో మంగళవారం హోలీ పండుగ వేడుకలు స్థానిక కౌన్సిలర్ బొగ్గుల స్వప్న సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా 6వ వార్డులో అందరూ కలిసి హోలీ పండుగ వేడుకలు నిర్వహించుకుని ఒకరిపై ఒకరు రంగుల చల్లుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ స్వప్న సురేష్ మాట్లాడుతూ అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇంద్రధనస్సులో ఉండే ఏడు రంగుల వలె మీ అందరి జీవితాలు రంగుల మాయం కావాలని కోరుకుంటూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ హోలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు

## -- పర్యావరణ పరిరక్షణకు యువకుల పిలుపు

మర్పల్లి: మండలంలోని పంచలింగాల్, సిరిపురం, దామస్తాపూర్, కోటమర్పల్లి, తుమ్మలపల్లి, బిల్కల్, కల్కోడ , తదితర గ్రామాల్లో హోలీ పండుగను యువకులు , మహిళలు, ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. రంగుల పండుగ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో వేడుకలను నిర్వహించారు. ప్రత్యేకంగా పంచలింగాల యువకులు ఈసారి రసాయన రంగులను ఉపయోగించకుండా మట్టితో హోలీ సంబరాలను నిర్వహించడం విశేషంగా నిలిచింది. పర్యావరణానికి హానికరమైన రసాయన రంగుల బదులుగా సహజమైన మట్టిని ఉపయోగించి హోలీ ఆడుతూ, పర్యావరణాన్ని కాపాడాలని సందేశం ఇచ్చారు.

ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ, ప్రకృతిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పండుగలను కూడా పర్యావరణహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. చిన్నారులు, మహిళలు కూడా హోలీ



వేడుకల్లో పాల్గొని సంబరాలను మరింత ఉత్సాహంగా మార్చారు. కాగా మండలంలోని కొన్ని గ్రామాల్లో సోమవారం కామ దహనం చేయగా హోలీ పండుగను బుధవారం జరుపుకోనున్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



నడిగూడెం,మార్చ్ 03 ( విజన్ ఆంధ్ర ):నడిగూడెం మండల పరిధిలోని 190 సర్వే నంబర్లో గల గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు నడిగూడెం, మునగాల మండలాలకు చెందిన వేలాది మంది భక్తులు హాజరై స్వామివారి దర్శనం పొందారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రామాపురం,బారాకత్ గూడెం,కృష్ణానగర్ ప్రాంతాలకు చెందిన సర్పంచులు,వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు మరియు భక్తులుతండోపతండాలుగా తరలివచ్చి కార్యక్రమాన్ని ఘనతపరిచారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా 10 జంటలు పీటలపై కూర్చొని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మొత్తం కార్యక్రమం భక్తుల హర్షధ్వానాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# గరిడేపల్లి మండలంలో మిన్నంటిన హోలీ సంబరాలు

## రంగుల కేళిలో మునిగితేలిన చిన్నారులు, పెద్దలు

గరిడేపల్లి, మార్చి 4 విజన్ ఆంధ్ర : మండల వ్యాప్తంగా మంగళవారం హోలీ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. 'రంగుల పండుగ'ను పురస్కరించుకుని గ్రామాల్లో చిన్నాపెద్దా తేడా లేకుండా అందరూ రంగుల కేళిలో మునిగితేలారు.

**సందడిగా మారిన వీధులు**

ఉదయం నుండే మండల కేంద్రంతో పాటు పరిధిలోని అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆత్మీయంగా గడిపారు. ముఖ్యంగా యువత సందడి చేశారు.

**చిన్నారుల కేరింతలు**

ఈ ఏడాది హోలీ వేడుకల్లో చిన్నారుల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లి రంగుల బాటిళ్లు: పిల్లలు రంగుల బాటిళ్లు (పిచికారీలు) పట్టుకుని వీధుల్లో పరుగులు తీస్తూ ఒకరిపై ఒకరు రంగుల నీళ్లు చల్లుకుంటూ ఎంతో సంతోషంగా గడిపారు. పెద్దలు సైతం తమ



బాధ్యతలను పక్కన పెట్టి, పిల్లలతో కలిసి రంగులు పూసుకుని చిన్న పిల్లలైపోయారు.

**శాంతియుతంగా వేడుకలు**

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ సోదరభావంతో వేడుకలను జరుపుకున్నారు. రసాయన రంగులకు దూరంగా ఉండి, ప్రకృతి సిద్ధమైన రంగులను వాడాలని పలువురు సూచించగా, సాయంత్రం వరకు మండలమంతా రంగులమయంగా కనిపించింది

# పంచాయతీ కాంప్లెక్స్ మరమ్మతులకు గ్రామసభ తీర్మానం



కారేపల్లి,మార్చ్ 3(విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండల పరిధిలోనే విశ్వనాథపల్లి గ్రామపంచాయతీలో గల పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ కు సంబంధించి మరమ్మతులు చేపట్టేందుకు గ్రామసభ ఆమోదం తెలిపింది. మంగళవారం ఈ సందర్భంగా కారేపల్లి క్రాస్ రోడ్డులోనీ కాంప్లెక్స్ షాపింగ్ ను సర్పంచ్ ఇస్లావత్ రాజు,వార్డు సభ్యులు బొగ్గరపు ముఖర్జీ పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా విడుదలైన నిధులతో షాపింగ్ కాంప్లెక్స్ కు సంబంధించి షెటర్లు,రిపేరు,భవనానికి సంబంధించిన మరమ్మతులు చేపట్టేందుకు పరిశీలన చేయడం జరిగిందని సర్పంచ్ రాజు,వార్డు సభ్యులు తెలిపారు. త్వరలోనే పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు.

# మానసిక వికలాంగులకు అన్నదానం పండ్లు పంపిణీ

నడిగూడెం, మార్చి 3 ( విజన్ ఆంధ్ర ) : శనగల రాధాక్రిష్ణ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ ఆశ్రమంలో మంగళవారం హోళీ పర్వదినాన్ని పురస్కరించుకుని తాడిగూడెం మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన జంపాల వెంకన్న ఉమా దంపతుల ఆర్థిక సహకారంతో వికలాంగు లకు అన్నదానం,పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలో నివసిస్తున్న 40 మంది మానసిక వికలాంగులు,చిన్నారులకు భోజనం వడ్డించి,పండ్లు పంపిణీ చేశారు. సమాజ సేవలో భాగంగా ముందుకు వచ్చిన దాతలను సంస్థ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ నిర్వాహకులు,సభ్యులు పాల్గొన్నారు.



# ఆదివాసుల మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అడుగులు వేస్తున్న సారపాక సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 3 (విజన్ ఆంధ్ర) : అడుగడుగునా ఆంక్షలతో ఆదివాసి గిరిజన ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్న అటవీ అధికారుల పనితీరును జిల్లా కలెక్టర్ కు వివరించిన సారపాక సర్పంచ్

గిరిజన ప్రజల కష్టాలకు చలించిపోయి.. నేనున్నానంటూ గిరిజన ఆదివాసీలకోసం తానే స్వయంగా ప్రజాదర్బార్ కు కదిలిన సర్పంచ్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని, మోతెపట్టి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని రెండు గిరిజన గ్రామాలైన శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీ, చింతకుంట ఆదివాసి గిరిజన ప్రజల కష్టాలను తీర్చేందుకు ప్రజాదర్బార్లో వినతి పత్రాన్ని అందజేసిన సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్.

గత 35 ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటూ ఆ రెండు గ్రామాల్లో జీవనం సాగిస్తున్న సుమారు 400 మంది గిరిజన ఆదివాసి కోయ జాతుల ప్రజలకు కనీస మౌలిక వసతులైన ప్రాథమిక పాఠశాల, ప్రైమరీ హెల్త్ సెంటర్, కరెంటు, మంచినీటి వసతికై మిషన్ భగీరథ పైపులైను, గ్రావెల్ రోడ్డు, ప్రతి ఇంటికి బాత్రూంలు, ఏర్పాటు చేయాలంటూ ప్రజాదర్బార్ కు వినతి పత్రాలు అందజేసిన రెండు గ్రామాల గిరిజన ఆదివాసీలు.

ఆది వాసి గిరిజన ప్రజల తరపున ప్రజా దర్బార్ కు వెళ్లిన సారపాక మేయర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శివరాం కిషోర్ నాయక్ అక్కడి సమస్యలను జిల్లా కలెక్టర్కు వివరించి మా గ్రామ పంచాయతీ తరపున అభివృద్ధి చేద్దామని మేము ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. స్థానిక ఫారెస్ట్ అధికారులు అడుగడుగునా అడ్డుపడుతున్నారని తెలియజేశారు.

గత 30 సంవత్సరాల నుంచి సరైన రోడ్డు సదుపాయం లేక గర్భిణీ స్త్రీలు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు ఉన్నాయని కలెక్టర్కు వివరించారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజన పిల్లలు చదువు బాట పట్టాలంటే ప్రాథమిక పాఠశాల తప్పనిసరి అని అలాగే కనీస వైద్య సదుపాయాన్ని అందించే విధంగా ఆ రెండు గ్రామాలకు ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, చీకట్లో జీవనం సాగిస్తున్న వారి గ్రామాలకు కరెంటు సదుపాయం కల్పించాలని మరియు రెండు గ్రామాలను అనుసంధానం చేసే విధంగా సుమారు 650 మీటర్ల ఉన్న గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించే విధంగా స్థానిక అటవీ శాఖ అధికారుల ఆంక్షలు తొలగించి పర్మిషన్ జారీ చేయాలని కోరిన సారపాక మేజర్ సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్.

స్పందించిన కలెక్టర్ లు అందుతాయని ఆ రెండు గ్రామాల గిరిజన ఆదివాసీలకు తెలియజేశారు అలాగే ఆ రెండు గ్రామాల ప్రజల అభివృద్ధి విపెట్టవద్దనిటి ఆంక్షలు పెట్టవద్దని అటవీ అధికారులకు తెలియజేశారు.. అలాగే కొత్తగా అడవులు నరికి పోడు చేయవద్దని ఆ గ్రామ ప్రజలకు మరియు ఇప్పటికే చేసుకుంటున్న పోడు ఆక్రమించుకోవద్దని అటవీ అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టం చేసినట్లు మీడియాకు తెలిపిన గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శివరాం నాయక్.. సందర్భంగా సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేసిన చింతకుంట మరియు శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీ గిరిజన ఆదివాసీలు

# వ్యవసాయ సామాజిక కార్యకర్తకు నంది పురస్కారం

నడిగూడెం, మార్చి 03 ( విజన్ ఆంధ్ర) : మండల కేంద్రానికి చెందిన సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వ్యవసాయ సామాజిక కార్యకర్త, కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి)కు ప్రతిష్ఠాత్మక నంది పురస్కారం లభించింది. సోమవారం హైదరాబాద్‌లోని బిర్లా మందిర్ ప్రాంగణంలోని విజయభాస్కర్ ఆడిటోరియంలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘన కార్యక్రమంలో ప్రముఖ సినీ నిర్మాత అంబికా కృష్ణ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ శిరీషా రెడ్డి, టీవీ నటుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపయ్య మాట్లాడుతూ, తాను గత నాలుగేళ్లుగా స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయంపై రైతు చైతన్య యాత్రకు గుర్తింపుగా ఈ అరుదైన గౌరవం దక్కడం ఆనందంగా ఉందన్నారు. రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడం, రసాయన రహిత పద్ధతులను ప్రోత్సహించడం తన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా రైతుల సంక్షేమం కోసం మరింత సేవ చేయాలని సంకల్పించినట్లు పేర్కొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే ఉప్పల గోపాల రెడ్డికి ఘన నివాళులు

గద్వాల మార్చి 3 (విజన్ ఆంధ్ర) :గద్వాల మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు ఉప్పల గోపాల్ రెడ్డి 33వ వర్ధంతి సందర్భంగా మంగళవారం గద్వాలలో రాయల్ లాడ్జ్ దగ్గర ఉన్న ఆయన విగ్రహమునకు పూలమాలలు వేసి వారి మనవడు సిద్దార్థ రెడ్డి, రఘునాథ్ రెడ్డి,రవి రెడ్డి,రిషి రెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు మోహన్ రావు,వైండింగ్ రాములు,కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, నూర్అహ్మద్, అచ్చన్న గౌడ్, జితేందర్ రెడ్డి, భీమ్సేన్ రావు, విజయ్, మేనేజర్ రమేష్ గౌడ్, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం హమాలి నాయకులు,వర్కర్స్ కు వారి కుటుంబ సభ్యుల మధ్య పండ్లు పలహారాలు పంచడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కీర్తిశేషులు గోపాల్ రెడ్డి 1967, 1985 సంవత్సరములలో రెండు పర్యాయములు శాసనసభ్యులుగా ఎన్నికైనారనీ ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆయన హయాంలోనే నిర్మాణం అయినదన్నారు.నీతిగా నిజాయితీగా పాలన సాగించిన ఉప్పల గోపాల్ రెడ్డి కి ఘనమైన నివాళులు అర్పించారు.

# ధర్మవీర్ యోగా శిక్ష ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చి 3 : హోలీ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ధర్మవీర్ యోగా శిక్ష ఆధ్వర్యంలో మరియు ఎంఎండి ఆధ్వర్యంలో మహిళలు, ప్రతినిధులు స్థానికులు హోలీ సంబరాలు ఘనంగా జరుపుకోన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువు కట్టమీద హోలీ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రతినిత్యం బిజీగా ఉండే ప్రజలు హోలీ సందర్భంగా ఎల్లమ్మ చెరువు పైన మహిళలు పురుషులు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.అనంతరం పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, ధర్మ వీర్ యోగా శిక్షకురాలు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఐలేని అనిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడబోయిన రజిని, హేమలత చిత్ర పూర్ణిమ లత యోగ సాధకులు పాల్గొన్నారు ఎంఎండి



నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొలిశెట్టి సుధాకర్, సంపత్, సతీష్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి రేంజ్‌లో ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ వేడుకలు



ప్రాముఖ్యతను చాటిచెప్పే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కారేపల్లి రేంజ్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మానవ జీవనానికి మద్దతు ఇవ్వడంలో వన్యప్రాణుల పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ...భావితరాల మనుగడ కోసం జీవవైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.మెరుగైన భవిష్యత్తు కోసం ప్రకృతిని వన్యప్రాణులను రక్షించుకుందాం అనే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి రేంజ్ అటవీ శాఖ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజనుల అనుమతి లేనిదే కంధకాలు తీయొద్దు

*పోడు భూముల్లో కంధకాలు తవ్వితే ఊరుకోమని న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం రేంజర్ కమలకు మునకనపల్లి ఆదివాసీ ప్రజలు వినతి పత్రం*

చర్ల/ దుమ్ముగూడెం, మార్చి 3 (విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పైడిగూడెం గ్రామపంచాయతీ మునకనపల్లి గ్రామంలో గిరిజన ఆదివాసులకు సమాచారం ఇవ్వకుండా పోడు భూముల్లో సోమవారం రాత్రి సమయంలో ఫారెస్ట్ అధికారులు భారీ జెసిబితో కందకాలు తవ్వడాన్ని వ్యతిరేకిస్తూ గిరిజన ఆదివాసి ప్రజలు జెసిబి అడ్డుకున్నారు, ఫారెస్ట్ అధికారులకు గిరిజనులకు ఘర్షణ వాతావరణం ఏర్పడింది, పేసా గ్రామ సభ మునకనపల్లి గ్రామంలో ఏర్పాటు చేయాలని దుమ్ముగూడెం మండలం అటవీ శాఖ అధికారి కమలకు గిరిజన ఆదివాసులతో కలిసి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా ముసలి సతీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ సంరక్షణ నియమాల పేరుతో ఆదివాసుల పోడుభూములు గుంజుకొని ఆదివాసులను అడవి నుంచి వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తుందని, కోర్టు ఆర్డర్లను, ఫేస చట్టాన్ని, 1/70 చట్టాన్ని, తుంగలో తొక్కుతూ ఆర్ఓఎఫ్ఆర్ కమిటీకి గ్రామ పెద్దలకు, ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా రాత్రికి రాత్రి జెసిబితో కందకాలు తవ్వకాలు



జరుపుతున్నారని పట్టా పోడు భూముల్లో కంధకాలు తవ్వితే సహించేది లేదని పట్టాలున్న పోడుభూముల్లో ఫారెస్ట్ అధికారులు ఏ చట్టం ప్రకారం కంధకాలు తవ్వుతారని ఆయన మండిపడ్డారు ట్రెంచ్ కొట్టడాన్ని అడ్డుకున్న గిరిజనులపై అక్రమ కేసులు పెడతామని ఇళ్లల్లోకి వెళ్లి ఫారెస్ట్ అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారనీ ఇది సరైన పద్ధతి కాదని ఈ పద్ధతి మానుకోవాలని 2005 సంవత్సరం కంటే ముందునుండే అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడుభూములు సాగుచేసుకుంటున్నారని ఆయన అన్నారు, ఇదే వైఖరి అనుసరిస్తాం అని మీరు అనుకుంటే ఆదివాసి ప్రజలను ఐక్యం చేసుకొని ఉద్యమాలను ఉధృతం చేస్తామని న్యూ డెమోక్రసీ పార్టీగా హెచ్చరిస్తున్నాం అని అన్నారు , ఈ కార్యక్రమంలో గిరిజన ఆదివాసి ప్రజలు ఆర్ఓఎఫ్ఆర్ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలో హోలీ సంబరాలు


## -- పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి మార్చి 03 వలిగొండ (విజన్ ఆంధ్ర) భువనగిరి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు మంగళవారం హోలీ పండుగ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి మహిళలు యువకులు చిన్నారులు నాయకులు కార్యకర్తలు రంగులు చల్లుకుంటూ డీజే బ్యాండ్ వాయిద్యాలతో నృత్యాలు చేసుకుంటూ ఈ సందర్భంగా వాడవాడలా బైక్ ర్యాలీ తీశారు ర్యాలీలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రధాన ఆకర్షణగా నిలిచారు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే నృత్యం చేశారు రంగులు పూసుకుంటూ సందడిగా గడిపారు నియోజక వర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



# నేటి నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర

జహీరాబాద్ మార్చి 03 (విజన్ఆంధ్ర) : ఝరాసంగం మండలం పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మార్చి 4, 6, 8 తేదీల్లో మూడు విడతలుగా జాతర ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి రోజు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించడంతో పాటు సాయంత్రం భక్తులు బోనాలు సమర్పించనున్నారు. రాత్రి వేళ "ఎల్లమ్మ నాటకం" తొలి భాగం భక్తులను అలరించనుంది. మార్చి 6న నిత్య పూజల అనంతరం ఎడ్లబండ్ల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం "ఎల్లమ్మ నాటకం" రెండో భాగం ప్రదర్శించబడుతుంది. ముగింపు రోజు అయిన మార్చి 8న ప్రత్యేక పూజలతో పాటు "ఎల్లమ్మ జీవిత చరిత్ర" నాటకం చివరి భాగం ప్రదర్శించనున్నారు. గత 32 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ జాతరలో పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.





## చిన్నారుల హోలీ సంబరాలు...

బోధన్,మార్చి (విజన్ ఆంధ్ర) 03.. బోధన్ పట్టణంలోని 16వ వార్డులో చిన్నారులు వినూత్నంగా హోలీ సంబరాలు జరుపుకుని అందరినీ ఆకట్టుకున్నారు. మంగళవారం హోలీ వేడుక సందర్భంగా చిన్నారులు ప్రత్యేకంగా ట్రాక్టర్ ట్రాలీ లో నీటిని నింపి, అందులో రంగులు కలిపి వీధుల గుండా తిరుగుతూ ఆనందంగా హోలీ పండుగను జరుపుకున్నారు. వారి ఈ వినూత్న ఆలోచన స్థానికులను ఆకర్షించడంతో పాటు పండుగకు ప్రత్యేక వాతావరణాన్ని తీసుకొచ్చింది.

## వేసవిలో తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు



చేవెళ్ల,మార్చి 03 (విజన్ ఆంధ్ర): వేసవిలో తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని 18వ వార్డు కౌన్సిలర్ మంగలి కల్యాణియాదగిరి తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని స్థానికులు తెలియజేయడంతో మంగళవారం అంగడి బజారు కాలనీలో బోరు శుద్ధి పనులు చేపట్టారు. ఈ పనులను కౌన్సిలర్ మంగలి కల్యాణియాదగిరి సమన్వయంతో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, 15వ వార్డు ప్రతినిధి బండారు శైలజా ఆగిరెడ్డి కలిసి పరిశీలించారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో పట్టణంలోని ప్రతి వార్డులో తాగునీటి సరఫరా ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు అమలు చేస్తున్నట్లు చైర్‌పర్సన్ వివరించారు. అవసరమైతే కొత్త బోర్ల ఏర్పాటు చేయడం, పాత బోర్లకు శుద్ధి కార్యక్రమాలు నిర్వహించడం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## చంద్ర గ్రహణం సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధ అలయాలు మూసివేత

గద్వాల మార్చి 3 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా లో చంద్ర గ్రహణం సందర్భంగా అలంపూర్ పట్టణంలోని 5వ శక్తి పీఠం శ్రీ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ఆలయాలు, బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, గద్వాల పట్టణంలోని జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ దేవాలయం, శ్రీ మల్లకల్ తిమ్మప్ప స్వామి దేవాలయం, శ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం తలుపులు మూసి వేయడం జరిగినది. తిరిగి రేపు 04.03.2026 బుధవారం రోజు ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ అనంతరం ఉదయం గం.9-00 నుండి దర్శనములు పునః ప్రారంభించబడునని పలు ఆలయాల కార్యనిర్వాహణ అధికారులు తెలియజేశారు.



# మర్పల్లిలో ఆలయాల అభివృద్ధికి భారీ ముందడుగు

### ఆలయాల నూతన నిర్మాణానికి దేవాదాయ శాఖ స్థపతి వెంకటేశ్వర్ల తో అంచనాలు

### -- స్వంత నిధులతో బోర్లు వేయనున్న గూడెం రాములు యాదవ్



మర్పల్లి మార్చ్ 03 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని బీరప్ప గుడి, వెంకటేశ్వర స్వామి తో పాటు ఎనిమిది గ్రామదేవతల ఆలయాల అభివృద్ధి పనులకు వేగం పెరిగింది. దేవాదాయ శాఖ అసిస్టెంట్ స్థపతి వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో నూతన నిర్మాణాలకు సంబంధించిన ఎస్టిమేషన్ ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, హనుమాన్ మందిర్ ఆలయ కమిటీ చైర్మన్ శాతల్లి రంగారెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్ సర్వేష్, గ్రామ పెద్దలు పాల్గొని స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ కీలక ప్రకటన చేశారు. బీరప్ప గుడి మరియు వెంకటేశ్వర స్వామి గుట్ట వద్ద తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని తన స్వంత నిధులతో బోర్లు వేయనున్నట్లు ప్రకటించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. అలాగే ఊరడమ్మ గుడి, కట్ట మైసమ్మ ఆలయం, హనుమాన్ మందిరం ముందు ప్రహరీ గోడ, కమాన్ నిర్మాణానికి కూడా ఎస్టిమేషన్ వేయించినట్లు తెలిపారు. ఆలయాలను అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు నాయకులు వెల్లడించారు. త్వరలోనే మర్పల్లి ఆధ్యాత్మిక కేంద్రంగా విరజిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని యువకులు ఆధ్యాత్మిక వైపు అడుగులు వేయాలని వారు కోరారు. గ్రామంలో జరిగే ఆలయాల నిర్మాణం కొరకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటి గారి జగదీశ్వర్, శ్రీనివాస్ గుప్తా, నర్సింలు యాదవ్, బీసీ సెల్ అధ్యక్షుడు సర్వేశ్వర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వడ్ల వెంకటేశం, కృష్ణ కుమార్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, యువకులు వీరేశం, విక్రం, నర్సింలు, నాగేష్, గణేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


# పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు ఘన సత్కారం

బెల్లంపల్లి, మార్చి 02 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో సోమవారం పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్‌లుగా గెలుపొందిన కౌన్సిలర్ సభ్యులకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి రమేష్ విశిష్ట అతిథిగా హాజరై విజేతలను అభినందించారు. పద్మశాలి కుల పెద్దల సమక్షంలో కౌన్సిలర్లు డీకొండ పద్మ, బత్తుల అనిత, కంకటి ప్రణిత, చిప్ప అర్చన, నీలి హారిక, కొక్కుల రామ్మూర్తి లను శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



అదేవిధంగా సోమగూడెం నివాసి దూడం మహేష్ శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ పద్మశాలి సమాజం ఐక్యంగా ఉండి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమం విజయవంతం చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణలో రానున్న 4 రోజులు జాగ్రత్త!



గద్వాల మార్చి 03 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్ర పెరుగుతోంది. రానున్న నాలుగు రోజులు ఉష్ణోగ్రత 2-3 డిగ్రీలు పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్, కొత్తగూడెం, భూపాలపల్లి, గద్వాల, ఆసిఫాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, ములుగు, నాగర్ కర్నూల్, నారాయణ్ పేట, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 36లీసి నుంచి 40లీసి వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ అవగాహన ర్యాలీ

వెంకటాపురం మార్చి 03 (విజన్ ఆంధ్ర) : వన్య ప్రాణుల దినోత్సవంసందర్భంగా ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రముతో పాటు పుర వీదులలో అటవీ శాఖ సిబ్బంది మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ డీ ఓ ద్వాలియ మాట్లాడుతూ మనుషులతోపాటు వన్యప్రాణులకు సమాన ప్రాధాన్యం ఉంది అని, వృక్ష, జంతు జాతులు సహజ పర్యావరణ వ్యవస్థలో భాగంగ అని, ఆహార చక్రం సక్రమంగా కొనసాగడంలో ముఖ్య భూమిక పోషిస్తాయి ,పర్యావరణ సమతుల్యంలోనూ ఇవి కీలకంగా వ్యవహరిస్తాయి అని అన్నారు. అడవుల నిర్మూలన, సహజ వనరుల వ్యవస్థల విధ్వంసం లాంటి అనేక మానవ చర్యల కారణంగా ఎన్నో జాతులు ప్రస్తుతం అంతరించే స్థితికి పోతున్నాయి .దీన్ని అరికట్టి వన్యప్రాణుల ప్రాముఖ్యం గురించి ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా మార్చి 3న 'ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం'గా నిర్వహిస్తారు. వన్యప్రాణుల ఆవశ్యకత గురించి ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు అవి అంతరించడం వల్ల కలిగే నష్టం , అడవుల్లో సహజసిద్ధ ప్రాంతాల్లో స్వేచ్ఛగా సంచరించే జీవజాతులను వన్యప్రాణులుగా పేర్కొంటారు. భూమిపై, నీటిలో, చెట్లపై, బొరియల్లో నివసించే జీవజాలం; క్షీరదాలు, వివిధ రకాల పక్షిజాతులు మొదలైన



వాటిని వన్యప్రాణులుగానే పరిగణిస్తారు. అడవులు అనేక రకాల వృక్ష జాతులు, వన్యప్రాణులకు సహజ ఆవాసం. వన్యప్రాణులు ఆహారం, నివాసం కోసం అడవులను తమరక్షిత ప్రదేశంగా భావిస్తాయి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓవంశీ కృష్ణ, ఆర్ సి బాలక్రిష్ణ, సెక్షన్ ఆఫీసర్ లు దేవయ్య, శ్రీనివాసరావు, వెంకటాపురం డివిజన్ సిబ్బంది. పాల్గొన్నారు.



## మల్హర్‌లో ఘనంగా హోలీ సంబరాలు

మల్హర్,మార్చి 03 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండలంలో మంగళవారం హోలీ పండుగ సంబరాలను ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, యువత రంగుల పండుగ హోలీని ఘనంగా జరుపుకున్నారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో యువత పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో జరుపుకొని స్నేహితులు బంధువులు పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు . మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ హోలీ పండుగ ప్రజలందరి కుటుంబాల్లో ఆనందోత్సహాలు నింపాలని ఆకాంక్షించారు.

## ఆర్టీసీ కండక్టర్ అంత్యక్రియలకు ఆర్థిక సాయం



ఉట్నూర్, మార్చి 03, (విజన్ ఆంధ్ర) : అనారోగ్యంతో మృతి చెందిన ఆర్టీసీ కండక్టర్ అంత్యక్రియలకు ఆ సంస్థ తరపున ఆర్థిక సహాయం అందించారు. ఉట్నూర్ ఆర్టీసీ డిపో లో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వేముల ఉషన్న అనారోగ్యంతో హైదరాబాదులోని ఆర్టీసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఐతే మృతి చెందిన కండక్టర్ ఉషన్న అంత్యక్రియల కోసం సంస్థ తరపున దహన సంస్కారాలు నిమిత్తం రూ. 30 వేల నగదును ఉట్నూర్ ఆర్టీసీ డిపో క్యాషియర్ చంద్రశేఖర్ మృతుని స్వగ్రామం ఇంద్రవెల్లి మండలం కేస్లాగూడ గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ తరపున కండక్టర్ కుటుంబానికి అందవలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆయన వారికి తెలిపారు.

## రాజ్యసభ సీటు మాదిగ సామాజిక వర్గంకు కేటాయించాలి

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్**

వెంకటాపురం మార్చి 03 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రాజ్యసభ సీట్లలో ఒకదానిని దళితులకు (మాదిగ సామాజిక వర్గానికి) కాంగ్రెస్ పార్టీ కేటాయించాలని ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా, వెంకటాపురం మండల అధ్యక్షుడు యాసం రమేష్ కోరారు.

రాబోయే రాజ్యసభ ఎన్నికలలో దళితమాదిగ ప్రతినిధికి అవకాశం ఇవ్వాలి అని,దళితులకు రాజ్యసభలో తగిన ప్రాతినిధ్యం కల్పించడం రాష్ట్రాల మండలిగా పిలవబడే ఈ ఎగువ సభలో వివిధ వర్గాల ప్రయోజనాలను కాపాడటానికి దళిత నాయకులకు రాజ్యసభ సీట్లు కేటాయించడం ద్వారా శాసన తయారీ ప్రక్రియలో మరియు జాతీయ విధానాల్లో వెనుకబడిన వర్గాల గొంతుక వినిపించే అవకాశం కలుగుతుందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యాసం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు.



# మన ధర్మమే మనకు రక్ష..!

**- మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్**
**- జహీరాబాద్ చేరుకున్న రథయాత్ర**
**- అడుగడుగునా నీరాజనం**
**- ఘనంగా స్వాగతం పలికిన పట్టణ భక్తులు**



జహీరాబాద్ మార్చ్ 03 (విజన్ ఆంధ్ర): భారతీయ సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, మన ధర్మమే మనకు రక్షణగా నిలుస్తుందని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్ కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బర్దిపూర్ ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమరతిథి సందర్భంగా నిర్వహిస్తున్న 37వ పాదయాత్ర--పల్లకి సేవ రథయాత్ర ఆరవ రోజైన మంగళవారం ఉదయం 6 గంటలకు హద్నూర్ నుంచి ప్రారంభమైంది. న్యామతాబాద్, చౌరస్తా గంగ్వార్, బంగ్లా మీర్జాపూర్, కొత్తూర్, బీదర్ క్రాస్ రోడ్ గ్రామాల మీదుగా ప్రయాణించి రాత్రికి జహీరాబాద్ కైలాసగిరి శివాలయానికి చేరుకుంది. రథయాత్రకు మార్గమధ్యంలోని గ్రామాల్లో భక్తులు అడుగడుగునా నీరాజనం పలుకుతూ ఘనంగా స్వాగతం అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక సభలో పీఠాధిపతులు భక్తులకు ప్రవచనామృతాన్ని అందించారు. భారతీయ సనాతన ధర్మం గొప్పదని, మన సంస్కృతి--సాంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇతర సంస్కృతులను అతి ఉత్సాహంతో అనుసరించడం సముచితం కాదని, మన మూలాలను మరిచిపోకుండా సనాతన విలువలను పరిరక్షించుకోవాలని సూచించారు. మనిషి పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి దశలోనూ భారతీయ సంప్రదాయాలు అణువణువునా నిండి ఉన్నాయని తెలిపారు. పాదయాత్ర సందర్భంగా కొత్తూర్, జహీరాబాద్ ప్రాంతాల్లో డాక్టర్ శరణప్ప, నర్సింహారెడ్డి, అల్లాడి నర్సింలు, రాజయ్య బెజగం, సాయిరెడ్డి విఠల్ రెడ్డి, నామరవి కిరణ్, బిర్నెల్లి విద్యాసాగర్ తదితరులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

# మనసును హాయి గొలిపే ప్రకృతి వనం

పెన్ పహాడ్, మార్చి 3( విజన్ ఆంధ్ర ) : ఆ గ్రామంలో పల్లె ప్రకృతి వనం ప్రతి ఒక్కరి మనసుని ఆకట్టుకుంటుంది. ఆ గ్రామ ప్రజలకే కాకుండా అటుగా వెళ్లే బాటసారులకు సైతం ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి. మండల పరిధిలోని న్యూ బంజారాహిల్స్ గ్రామపంచాయతీ లో ఉన్న పల్లె ప్రకృతి వనం చాలా బాగుంది . వీటిని సంరక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శిని మెచ్చుకోవాల్సిందే. వేసవికాలం గాని మరి వేరే ఏ కాలమైనా గాని మనసులోని ఆందోళన అంతా పోయి మనసును ప్రశాంతంగా మార్చుకోవాలంటే ఈ ప్రకృతి వడి లో సేద తీరాల్సిందే. ఈ ప్రకృతి వనం ధూపహాడ్ నుండి చెట్ల ముకుందాపురం పోయే ప్రధాన రహదారిపై న్యూ బంజారా హిల్స్ గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనం అటుగా పోయే బాటసారుల మనసును సైతం ఆకట్టుకుంటుంది. పట్టణాలలో ఉండే ప్రకృతి వనాలకు దీటుగా ఈ ప్రకృతి వనం ఉన్నది. అయితే కూర్చోవడానికి కొంచెం సేపు సేద తీరడానికి బెంచీలు ఏర్పాటు చేసి, పిల్లలు ఆడుకోవడానికి జారుడుబండ లాంటివి ఉంటే ఈ ప్రకృతి వనం గ్రామ పంచాయతీ ప్రజలకు, బాటసారులకు ఎంతో మేలుని చేస్తుంది. ఈ పల్లె ప్రకృతి వనంలో పెద్ద పెద్ద వృక్షాలు చూడటానికి అందంగా కనిపిస్తాయి ఆ చెట్ల మొదట్లో పిచ్చి మొక్కలు లేకుండా ముళ్ళ పొదలు లేకుండా పరిశుభ్రంగా వీటిని సౌరక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శిని మెచ్చుకోవాల్సిందే. ఈ వేసవిలో వృద్ధులు సేద తీరటానికి, విద్యార్థులు కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవ్వడానికి, చిన్నారులు స్వచ్ఛమైన ప్రకృతి గాలిని పీలుస్తూ స్వేచ్ఛగా ఆడుకోవడానికి బెంచీలు ఏర్పాటు చేయాలని, జారుడుబండ లాంటివి క్రీడ పరికరాలు ఏర్పాటు చేస్తే పట్టణ ప్రకృతి వనం లాగానే పల్లె ప్రకృతి వనాలని కూడా గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకుంటారు.




# పెన్ పహాడ్‌లో హోలీ సంబరాలు

పెన్ పహాడ్, మార్చి 3( విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలోని యువత డీజే పాటలకు నృత్యాలు చేస్తూ, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సందడి చేస్తున్నారు. మండల కేంద్రంలోని వసతిగృహం విద్యార్థులు ఘనంగా హోలీ జరుపుకున్నారు.చాలా ప్రాంతాల్లో రసాయన రంగులకు బదులుగా ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తూ పర్యావరణ స్పృహను చాటారు. మండలంలోని కొన్ని గ్రామాలలో గ్రహణం కారణంగా హోలీ వేడుకలు జరుపుకోలేదు. కొన్ని గ్రామాలలో తమ అభిమాన నాయకులతో కలిసి కార్యకర్తలు వేడుకలను జరుపుకున్నారు. కొన్ని గ్రామాలలో నూతన సర్పంచులతో, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రామ ప్రజలు వేడుకలు జరుపుతున్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు ఆఘతం కలగకుండా ఎస్సై కస్తాల గోపికృష్ణ చర్యలు తీసుకున్నారు. రంజాన్ మాసం, హోలీ పండుగలు ఒకే సమయంలో వచ్చినందున మతసామ్రస్యం చాటుతూ ఒకరినొకరు గౌరవించుకుంటూ వేడుకలను ప్రశాంతంగా జరుపుకున్నారు.



## చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాలు మూసివేత

చిలుకూరు మార్చి 03:( విజన్ ఆంధ్ర ) చంద్రగ్రహణం సందర్భంగా మండలంలో ఉన్న శ్రీఅభయాంజనేయస్వామి ఆలయం, శ్రీచెన్నకేశవ ఆలయం, కాల్వ ఒడ్డు శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం, శ్రీ కోదండ రామాలయం ఆలయాలు మూసి వేశారు, అంతకు ముందు ఆలయాల్లో ఆయా ఆలయాల ప్రధానార్చకులు చింత పట్టణం రజనీకాంత్ ఆచార్య, కృష్ణమాచార్యులు, గోపాలచార్యులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దేవాలయాలకు తాళాలు వేశారు

## చికిత్స పొందుతూ మహిళ మృతి...

పాపన్నపేట, మార్చ్ 3, విజన్ ఆంధ్ర; పురుగు మందు తాగి చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన జిన్న దుర్గాభవాని(24) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంది. తరచూ అనారోగ్య విషయమై ఇంట్లో బాధపడుతూ ఉండేది.గత నెల 27న రాతి వేళ ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగు మందు తాగింది.ఈ క్రమంలో కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం



మెదక్ జిల్లా హాస్పిటల్ కు తరలించారు.అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలి తండ్రి బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## మొలంగూర్ ఆటో యూనియన్ అధ్యక్షునిగా కన్నం...



విజన్ ఆంధ్ర: శంకరపట్నం: మొలంగూర్ గ్రామ ఆటో ఓనర్స్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షునిగా కన్నం సదానందం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు సదానందం తెలిపారు. ఈ సందర్భంగా సదానంద మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలమూరు గ్రామంలోని ఆటో యూనియన్ సమావేశాన్ని నిర్వహించి సంఘం నూతన కార్యవర్గాన్ని నియామకం చేసుకోవడం జరిగిందని, అధ్యక్షునిగా కన్నం సదానందం, ప్రధాన కార్యదర్శిగా కాలేషి రాకేష్, ఉపాధ్యక్షులుగా దాసా రపు సమ్మయ్య, కోశాధికారిగా మహమ్మద్ రుస్తుం అలీ, గౌరవాధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ పూదరి రాజు, గౌరవ ఉపాధ్యక్షులుగా గాజుల మహేష్, గౌరవ సలహా మోరె శ్రీనివాస్, నేరెళ్ల సంతోష్ కుమార్, గౌరవ సలహాదారుగా పెంట సాంబయ్య, వావిలాల రాజు, ప్రచార కార్యదర్శిగా దాసారపు శ్యాములను మరి కొంతమందిని కార్యవర్గ సభ్యులుగా, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సదానందం తెలిపారు.

## రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 3: రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు.

తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు.

**మావోయిస్టులు వస్తే ఆహ్వానిస్తాం..**

నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

కోడేరు మార్చి 3 (విజన్ ఆంధ్ర ) నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల పరిధిలోని యుపిఎస్ పసుపుల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమారి ఎస్. వైష్ణవి , డీఈవో కుమారి ఎం.ఇందు , ఎంఈవో కుమారి హరి చందన, . పాఠశాల ప్రధానోపాధ్యాయిని కుమారి యమ్.,అశ్విని ఒకరోజు కార్యక్రమం విధులు నిర్వహించడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహిస్తూ నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన సేవా భావాన్ని ప్రదర్శించారని. కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నిర్వహణా నైపుణ్యాలను పెంపొందించేలా విజయవంతంగా సాగిందని



ప్రధాన ఉపాధ్యాయులు సి వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాకర్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

### రంగులు పూసుకుంటూ సంబరాలు చేసుకున్న క్రీడాకారులులి

వేములవాడ ఆర్ సి మార్చి 03 (విజన్ ఆంధ్ర) : వేములవాడ పట్టణ కేంద్రంలో మంగళవారం రోజున వాకర్స్ క్రికెట్ క్లబ్ (డబ్ల్యూసిసి) ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది క్రీడాకారులందరూ ఆనందోత్సాహాలతో రంగులు పూసుకుంటూ జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాకర్స్ క్రికెట్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుట్టం దేవరాజు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయాన్నే వాకింగ్ చేయడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతిరోజు వాకింగ్ చేయడం ద్వారా శరీరం ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటుందని అన్నారు ప్రతిరోజు ఎన్నో పనులతో బిజీ బిజీగా ఉండే జీవితంలో ప్రతిరోజు ఉదయం ఒక గంట వాకింగ్ చేయడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు ప్రతిరోజు వాకింగ్ చేసుకుంటూ క్రికెట్ ఆడడమే కాకుండా ప్రతి పండుగ సందర్భంగా క్లబ్ సభ్యులందరూ కలిసి పండగ సంబరాలను చేసుకుంటామని తెలిపారు ఈరోజు హోలీ సందర్భంగా క్లబ్ సభ్యులందరూ కలిసి రంగులు పూసుకుంటూ ఆనందంగా హోలీ



పండగ జరుపుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ క్రికెట్ క్లబ్ అధ్యక్షులు మోటూరి ప్రవీణ్, ఉపాధ్యక్షులు డాక్టర్ రమణ, ప్రధాన కార్యదర్శి మ్యాకల మనోజ్, జాయింట్ కార్యదర్శి బెజ్జంకి రవీందర్ ,ట్రెజరీ కవల్ల గోపి, క్రీడాకారులు తిరుపతి, శరత్ గోపాల్, రాజు, రమణారెడ్డి, అజయ్, ప్రశాంత్, మల్లేశం, సుధాకర్, సుధాకర్, రామకృష్ణ విజయ్, సందీప్, నవీన్, అశోక్, శేఖర్ ,ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాలు పట్టించుకోని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### - - అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్

చేవెళ్ల,మార్చి 03 (విజన్ ఆంధ్ర): సెలవు రోజున పాఠశాలలను నడిపిస్తూ విద్యార్థులపై అధిక భారం మోపడం తగదని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. హోలీ పండుగ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలకు సెలవు ఉన్నప్పటికీ చేవెళ్లలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నిర్వహణ కొనసాగిందని తెలిపారు. దీనికి నిరసనగా ఏబీవీపీ నాయకులు పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. కార్పొరేట్ విద్యావ్యవస్థలు ఫలితాల పేరుతో విద్యార్థులపై అధిక ఒత్తిడి పెంచుతున్న పరిస్థితిని అధికారులు దృష్టిలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని మహిపాల్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, అనిల్, హరికృష్ణ, మల్లేష్, మందిర్, లోకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# శస్త్ర చికిత్స లేకుండా పిన్నింగ్ తో కుక్కకి విరిగిన ఎముకల అతుకు

**-వేలల్లో ఖర్చయ్యే వైద్యం పైసా ఖర్చులేకుండా ప్రాంతీయ పశువైద్యశాలలో అందుబాటు.**

**- అసిస్టెంట్ డైరెక్టర్ డా.. పి పెంటయ్య.**

కోదాడ మార్చి 03 (విజన్ ఆంధ్ర) : కోదాడ పట్టణం లో జంతు ప్రేమికుడి కుక్కని ఈ మధ్య పక్కింటి వ్యక్తి కర్రతో కొట్టడంతో ఎడమకాలి బొక్క విరిగింది. ఒకసారి పిన్నింగ్ చేసి సిమెంట్ కట్టు కట్టగా కాలు కింద నుండి తొడ వరకు వెళ్ళేసరికి వెడల్పు పెరిగి కట్టుకు బిగి దొరకక జారిపోతుంది. విరిగిన కాలు శస్త్ర చికిత్స కోసం వేరే ఆసుపత్రికి వెళ్లగా ఆపరేషన్ థియేటర్ ఖాళీగా లేక ఆపరేషన్ కి మూడు రోజుల సమయం పడుతుందని తెలిపారు. దానితో తిరిగి యజమాని కుక్కని ప్రాంతీయ పశువైద్యశాలకి తీసుకు వచ్చారు.విరిగిన కుక్క కాలుని పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య ,అక్కడ తీయించిన ఎక్స్ రే ఆధారంగా స్థానిక స్రవంతి ఆర్థోకర్ ఆసుపత్రిలో వాడగా మిగిలిన 3.5 యం యం పిన్ తీసుకొని ఆపరేషన్ లేకుండా విరిగిన కాలి ఎముకలోకి పిన్నింగ్ చేసి రెండు బొక్కలను అతికించారు. వేలల్లో ఖర్చు అవుతుందని భయపడి,పసరు కట్టుకోసం వెళ్దామని ఆలోచించగా పసరు కట్టు వద్దని ప్రాంతీయ పశువైద్యశాలకి కుక్కని తీసుకు వస్తే తాను ఇతర మార్గాల్లో కాలు అతికించడానికి ప్రయత్నిస్తానని చెప్పిన అసిస్టెంట్ డైరెక్టర్ ,అసలు ఖర్చే లేకుండా కుక్క కాలి బొక్కలను అతికించడం తో జంతు యజమాని సంతోషం వ్యక్తం చేశారు.చికిత్సా కార్యక్రమములో సిబ్బంది రాజు, చంద్రకళ పాల్గొన్నారు.

# కులమతాలకు, మతసామరస్యానికి ప్రతీక హోలీ

**- కౌన్సిలర్ ఉమా అంజన్ గౌడ్**

కోదాడ, మార్చి03 (విజన్ ఆంధ్ర) : హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం కుల,మతాలకు అతీతంగా చిన్నా,పెద్ద,ఆడ,మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ హోలీ పండుగ అని 30 వ వార్డు కౌన్సిలర్ కారింగుల ఉమా అంజన్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజీవ్ నగర్ వీధిలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కారింగుల ఉమా అంజన్ గౌడ్ మాట్లాడుతూ దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి హోలీ పండుగని చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ రంగులు చల్లుకుంటారని అన్నారు.హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలతో పాటు ఆనందాలు వెల్లివిరియాలని కోరారు.ఈ పండుగను ప్రజలు పువ్వులతో,రంగులతో ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారు.ఇలా రంగులు,పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ,సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని నమ్ముతారని అన్నారు.హోలీ పండుగ సహజమైన రంగులతో జరుపుకోవాలని అన్నారు.హోలీ అనంతరం స్నానాలకు బావుల వద్దకు



వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సురక్షితమైన ప్రాంతాలలోని స్నానాలు ఆచరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా యూత్ అధ్యక్షులు కొలిపాక రాజేష్, చలిగంటి ఉపేందర్, మిరియాల సైదులు, ఎర్రంశెట్టి రవీందర్, గోపి, కార్తీక్, సత్తార్, శ్రీకాంత్, మనోజ్, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- మండల ప్రజలు మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోండి.**

**- అనంతగిరి వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్.**



అనంతగిరి, మార్చి 03 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టిసారించిందని అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్ అన్నారు, దీనిలో భాగంగా మార్చి 4 బుధవారం అనంతగిరి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అన్ని రకాల ప్రత్యేక వైద్యులచె మెగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసి ఆరు రకాల వైద్య సేవలను గైనకాలజీ, చిన్నపిల్లల వైద్యులు, కంటి వైద్యులు, దంత వైద్యులు, ఎముకల వైద్యులు, షుగర్ బీపీ ఇతర వ్యాధుల కోసం జనరల్ మెడిసిన్ వంటి వైద్య సదుపాయాలను అందిస్తున్నామన్నారు కావున ఇట్టి అవకాశాన్ని అనంతగిరి మరియు కోదాడ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అనంతగిరి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్ కోరారు.

# ఆన్ లైన్ యూరియాతో రైతన్నలకు అనేక ఇబ్బందులు

**అచ్చంపేట నియోజకవర్గంలో యూరియా కొరత**

**గంటసేపట్లోనే యూరియా మాయం**

**సకాలంలో పంటలకు యూరియా వేయకపోవడంతో గీటుకబారుతున్న పంటలు**

**బ్లాక్ మార్కెట్లో యూరియా బస్తా 600 నుంచి 800 రూపాయలు**

**ఆందోళనలో రైతన్నలు**

అచ్చంపేట మార్చి .3 (విజన్ ఆంధ్ర) గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా యూరియా సప్లై చేయడంతో సకాలంలో అందక రైతులుఅనేక ఇబ్బందులు పడుతున్నారు ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో కూడా యూరియా కొరతతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు ప్రస్తుతం రబ్బీ సీజన్లో కూడా యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు తెలిపారు ఈ సంవత్సరం చెరువులు కుంటలు బోరు బావులు కింద పెద్ద మొత్తంలో మొక్కజొన్న పంటలు సాగు చేశారు వేరుశనగ పంట సాగు తక్కువగా రైతులు సాగు చేశారు మొక్కజొన్న పంటలకు యూరియా అవసరం ఎక్కువగా ఉండడంతో



రైతులు ఆన్లైన్లో తీసుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు ఆపోతున్నారు అచ్చంపేట నియోజకవర్గం లోని కొండనాగుల పిఏసిఎస్ అచ్చంపేట రైతు అగ్రో సెంటర్లలో యూరియా సప్లై అవుతున్నప్పటికీ ఆన్లైన్ సిస్టం ఉండడంతో సామాన్య రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు యూరియా సప్లై వచ్చిన గంట సేపట్లోనే స్టాక్ అయిపోయిందని అధికారులు చెప్తున్నట్లు రైతులు తెలిపారు అదే విధంగా కొంతమంది ఆన్లైన్లో బుక్ చేసుకుని యూరియా తీసుకున్న తర్వాత బ్లాక్ మార్కెట్లో 600 నుంచి 800 రూపాయల వరకు బస్తా విక్రయిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు యూరియా కొరత వల్ల సాగుచేసిన పంటలకు సకాలంలో యూరియా విచికారి చేయకపోవడంతో పంటలు గిట్టుక బారుతున్నట్లు రైతులు వాపోతున్నారు ఆన్లైన్ ద్వారా యూరియా సరఫరా చేయడం ద్వారా అసలు రైతులకు అన్యాయం జరుగుతుందని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో పాత పద్ధతి ద్వారానే యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు ఎకరాకు మూడు బస్తాలు పంపిణీ చేసేదని ప్రస్తుతం ఆన్లైన్ ద్వారా యూరియా అందడం లేదంటూ రైతులు మనోవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం సకాలంలో యూరియా సరఫరా చేసి రైతులకు అందజేయాలని కోరుతున్నారు ఈ సంవత్సరం మొక్కజొన్న వరి పంటలు ఎక్కువగా చెరువులు కుంటలు వద్ద సాగు చేయడంతో యూరియా కొరత తీవ్రంగా ఉందని సరిపడు యూనియన్ స్టార్ట్ చేయాలని రైతులు కోరుతున్నారు రైతు సేవ సెంటర్ లకు సింగల్ విండో కేంద్రాలకు యూరియా సరఫరా చేయడంతో ఫర్టిలైజర్ షాప్ లో సైతం యూరియా దొరకడం లేదని రైతులు తెలిపారు ప్రభుత్వం ఇప్పటికైనా సరిపడాంత యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు

# పోలీసులకు చిక్కిన కోడిపందాల కేటుగాళ్లు



తొర్రూర్ మార్చ్ 03(విజన్ ఆంధ్ర) తొర్రూర్ మండలంలో కోడిపందాల కేటుగాలను తొర్రూర్ పోలీసులు సాకచక్యంతో పట్టుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుర్తూర్ గ్రామ శివారులో గల మామిడి తోటలో కోడిపందాలు నిర్వహిస్తున్న వ్యక్తులను పట్టుకున్నామణి తొర్రూరు ఎస్సై జి ఉపేందర్ తెలిపారు. కోడిపందాలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులతో పాటు 65,400 17 పందెం కోళ్ళు నాలుగు సెల్ ఫోన్లు మూడు మోటార్ సైకిళ్లు ఒక బొలెరో వాహనం సంఘటనా స్థలంలో దొరికినట్లు చెప్పారు. వారి మీద కేసు నమోదు చేయడం జరిగిందని త్వరలో ఎస్సై పత్రికా విలేకరులకు తెలిపారు.

# ఆదివాసీ సంప్రదాయం రీతిలో హోలీ పండుగ



నార్నూర్, మార్చి 03(విజన్ ఆంధ్ర)మండల కేంద్రంలోని సుంగాపూర్ గ్రామ ఆదివాసీలు మంగళవారం ఆదివాసీ సంప్రదాయం రీతిలో ఘనంగా హోలీ కామదహనం (దురాడి )పండుగ వేడుకలు జరుపుకున్నారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాడవి లచ్చు, జూగాదిరావ్,ఇశ్రు,తెలంగ్ రావ్,ఉదగ్రీ శావ్,రాము, చిత్రు, భూమ్మా,లింగు,తుకారాం,గంగారాం, ప్రభు,సుభాష్, జంగు, దేవుశావ్,లక్ష్మణ్, సర్పంచ్,గ్రామ ప్రజలు పాలొగొన్నారు.

# చదువుల తల్లి వర్గల్ శ్రీ విద్యాదరి క్షేత్రం మూసివేత...

## సంపూర్ణ చంద్రగ్రహణం పురస్కరించుకొని...

గజ్వేల్ నియోజకవర్గం, 03 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : సంపూర్ణ చంద్రగ్రహణం పురస్కరించుకొని ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర ద్వార బంధనం చేశారు. మంగళవారం ఉదయం 6 గంటల నుండి బుధవారం తెల్లవారుజాము 6 గంటల వరకు ఆలయాలు మూసి ఉంచగా, భక్తుల దర్శనాలు నిలిపివేశారు. బుధవారం తెల్లవారుజామున ఆలయాల సంప్రోక్షణ, అభిషేకాలు, ప్రత్యేక పూజల అనంతరం నైవేద్యం సమర్పించి భక్తులకు తిరిగి దర్శన భాగ్యం కల్పించనున్నట్లు శ్రీ విద్యాధరి



క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, చంద్రశేఖర శర్మ సిద్ధాంతి ప్రకటించారు.

# గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

## -- 24 వారాల పరిమాణం గల గర్భాశయ ఫైబ్రైడ్ తొలగింపు

గజ్వేల్, 03 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ జిల్లా ఆసుపత్రి వైద్యులు మరో అరుదైన విజయాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన 43 ఏళ్ల మహిళ గర్భాశయంలో పెరిగిన భారీ ఫైబ్రైడ్ (లియోమయోమా)ను శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా తొలగించారు. బాధిత మహిళ 24 వారాల గర్భం అంత పరిమాణం (సుమారు 13/11/10 సెంటీమీటర్లు) ఉన్న పెద్ద గర్భాశయ కణితతో బాధపడుతోంది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పర్యవేక్షణలో డాక్టర్ త్రివేణి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ప్రేమ్ కిషోర్, అనస్థీషియా నిపుణులు డాక్టర్ మైపాల్, డాక్టర్ సతీష్ కుమార్ మరియు నర్సింగ్ సిబ్బందితో కూడిన బృందం ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించి కణితను తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళల్లో గర్భాశయ ఫైబ్రైడ్లు సాధారణమే అయినా, ఇంత పెద్ద పరిమాణంలో ఉండటం అరుదని తెలిపారు. పొత్తికడుపులో నొప్పి, బరువుగా ఉండటం. తరచుగా మూత్ర విసర్జన మరియు వెన్నునొప్పి.

సంతానలేమి లేదా పదేపదే గర్భస్రావాలు అవ్వడం, ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలని ఆమె సూచించారు. విజయవంతంగా ఆపరేషన్ చేసిన వైద్య బృందాన్ని సూపరింటెండెంట్ అభినందించగా, రోగి బంధువులు ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఆదివాసీ గ్రామాల్లో ఘనంగా కామ దహనం

బెల్లంపల్లి మార్చి 03 విజన్ ఆంధ్ర : హోలీ, కామ దహన వేడుకలను ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలు తమ సంప్రదాయ ఆచారాల ప్రకారం నిర్వహిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

కాసిపేట మండలంలోని ఆదివాసీ గ్రామాల్లో మంగళవారం కామదహన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కామ దహనానికి ముందుగా గిరిజన గ్రామాల్లో ప్రత్యేక ఆచారం కొనసాగుతోంది. ప్రతి ఇంటి నుంచి ఒక్కో కుడుక (చెక్క ముక్క)ను సేకరించి గ్రామ పటేల్ ఇంటికి తీసుకువస్తారు. అనంతరం గ్రామస్తులందరూ కలిసి ఆ కుడుకలను పోగుచేసి కామ దహనం నిర్వహిస్తారు.

ఈ ప్రక్రియను గ్రామ ఐక్యతకు ప్రతీకగా భావిస్తారు. గ్రామస్థులంతా సంప్రదాయాన్ని కచ్చితంగా పాటిస్తారు.

కామ దహనం అనంతరం గ్రామ పెద్దల ఆశీర్వాదాలతో అగ్నిచుట్టూ



ప్రదక్షిణలు చేసి, పంటలు బాగా పండాలని, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని ప్రార్థనలు చేశారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో పాటలు పాడగా, యువకులు నృత్యాలతో సంబరాలను జరుపుకున్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడమే లక్ష్యం

## -- క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు కొన్యాల బాల్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం, 03 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : గ్రామ స్థాయిలోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు, వారిని క్రీడల వైపు ప్రోత్సహించేందుకు సిద్ధిపేట జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కొన్యాల బాల్ రెడ్డి మంగళవారం ప్రత్యేక చొరవ తీసుకున్నారు. క్షీరసాగర్ మరియు కమలాబాద్ గ్రామాలకు చెందిన యువ క్రీడాకారులకు ఆయన సొంత ఖర్చుతో క్రికెట్ మరియు వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని, గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలన్నదే తమ ఆకాంక్ష అని తెలిపారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు మరియు గ్రామాల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. తమ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ చూపి, ఆట వస్తువులను అందజేసిన నాయకత్వానికి క్షీరసాగర్ మరియు కమలాబాద్ గ్రామ యువత హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రోత్సాహంతో తాము క్రీడల్లో మరింత ఉత్సాహంగా రాణిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి, యువత పురోగతికి నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ కొన్యాల బాల్ రెడ్డి సేవలు





అభినందనీయమని స్థానికులు కొనియాడారు.

# గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీలో ముసలం ?

**- పట్టణ అధ్యక్షుడి గడువు ముగిసినా ఊసెత్తని అధిష్టానం ?**

**- అయోమయంలో పార్టీ కార్యకర్తలు**

గజ్వేల్, 03 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) :

బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి ప్రస్తుతం అగమ్యగోచరంగా మారింది. గత కొంతకాలంగా సాగుతున్న అంతర్గత విభేదాలు, వర్గపోరు ఇప్పుడు బహిర్గతమై, సాధారణ కార్యకర్తలను తీవ్ర అయోమయానికి గురిచేస్తున్నాయి. ఎందుకు ఈ గందరగోళం? గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడి పదవీ కాలం ముగిసి చాలా కాలం గడుస్తోంది. కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో జరుగుతున్న జాప్యం వెనుక అసలు ఆంతర్యం ఏమిటో అర్థం కాక శ్రేణులు తలలు పట్టుకుంటున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక ప్రక్రియ పార్టీలోని వర్గపోరును రచ్చకెక్కించింది. నాయకుల మధ్య సమన్వయ లోపం, గ్రూపు రాజకీయాలు కౌన్సిలర్ల మధ్య చీలికకు దారితీశాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో గజ్వేల్ నియోజకవర్గంలోని కొందరు అగ్ర నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేశారని, వారి వల్లే బిఆర్ఎస్ కౌన్సిలర్లు మరియు పార్టీ పట్టు కోల్పోయిందని కార్యకర్తలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. కార్యకర్తల ఆవేదన మేము కేసీఆర్ అభిమానులం, కానీ ఇక్కడ ఎవరి వెనుక నడవాలో తెలియని పరిస్థితి నెలకొంది అని క్షేత్రస్థాయి కార్యకర్తలు వాపోతున్నారు. నియోజకవర్గ స్థాయి కీలక నాయకులు గ్రూపులుగా విడిపోవడంతో, ఎవరితో ఉంటే ఎవరికి కోపం వస్తుందోనన్న భయం వారిని వెంటాడుతోంది. నియోజకవర్గ రాజకీయ ముఖచిత్రం అంశం ప్రస్తుత పరిస్థితి పార్టీ సంస్థాగత నిర్మాణంగడువు ముగిసిన కమిటీలతో స్తబ్దుగా ఉంది. నాయకత్వ లోపం ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య సమన్వయం శూన్యం. కార్యకర్తల మనోగతంనిరాశ, నిస్పృహ మరియు అయోమయం. గజ్వేల్ కోటలో గులాబీ పార్టీ పట్టు సడలకుండా ఉండాలంటే, అధిష్టానం తక్షణమే జోక్యం చేసుకుని అంతర్గత




కుమ్ములాటలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో కార్యకర్తలు ప్రత్యామ్నాయాల వైపు చూసే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గజ్వేల్‌లో ఘనంగా హోలీ సంబరాలు

గజ్వేల్, 03 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో మరియు అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా హోలీ వేడుకలను జరపడం జరిగింది హోలీ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి హోలీ సంబరాలలో వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొని రంగురంగుల రంగులతో హోలీ సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాముని దానంతో ఈ వేడుకలు మొదలై చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హోలీ రంగులు అన్నారు. రంగులతో నిండిన ఈ హోలీ పండుగ మీ జీవితంలో ఆరోగ్యం, ఆనందంతోపాటు, శాంతి శ్రేయస్సును, కొత్త శక్తిని, కొత్త విజయాలను అందించాలని హోలీ రంగుల వలె మీ జీవితం కూడా సంతోషంగా రంగుమయం కావాలని హోలీ రంగులు మన జీవితంలో వెలిగించే రంగులు కావాలని కోరుకుంటూ ప్రజలందరికీ రంగురంగుల హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మబాయి నర్సింగ రావు, కౌన్సిలర్లు బొగ్గుల స్వప్న సురేష్, గోలి



మమతా సంతోష్, కామనీ మురళి, అత్తెలి శ్రీనివాస్, కప్ప మమతా పోచయ్య, భాగ్యలక్ష్మి కనక సేన,నాయకులు మాజీ సర్పంచ్ చంద్ర శేఖర్, హనుమంత్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు స్వామి చారి, సాయి, కుమార్, నరేష్ గౌడ్, బాకీ స్వామి, ప్రవీణ్, లక్ష్మణ్ గౌడ్ , బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులున్నారు.

# ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు





గజ్వేల్, 03 మార్చి 2026 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం డబుల్ బెడ్ రూమ్ లలోని బృందావన్ కాలనీలో హోలీ సంబరాలను కాలనీవాసులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు, హోలీ పండుగ మనలో ఐక్యత, స్నేహభావం, సహకారం పెంపొందించే పండుగ అని, ఈ పండుగ మీ కుటుంబాలలో ఇంద్రధనస్సులోని ఏడు రంగుల్లాగా మీ జీవితాల్లో శాంతి, సమృద్ధి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో అందరూ ఉండాలని ఆకాంక్షించారు. అలాగే బృందావన్ కాలనీలో ఉన్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకొని సమస్యలను పరిష్కరించాలని హోలీ పండుగ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రం, రాములు, చెన్న వెంకటేశం, జూపల్లి శ్యామ్ కుమార్, ప్రభాకర్, శివ,అశోక్, రాకేష్, చారీ, షాదుల్, శ్రీనివాస్, విశాల్, సాయి, నవీన్, స్మైలీ నర్సింహ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# నా ప్లాట్ ముందర ఉన్న డి.టి.ఆర్. వేరే చోటికి మార్చండి

## – ఆర్మీ జవాన్ ముండే సచిన్ వేడుకోలు....

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 03, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గల స్థానిక ప్రెస్ క్లబ్ లో ఒక ఆర్మీ జవాన్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ....ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక...విద్యా నగర్ లో...గత 4 సంవత్సరాల క్రితం బ్యాంకు నుండి లోన్ తీసుకొని ప్లాట్ కొనుగోలు చేశానని...ఎన్నో ఆశలతో ఇల్లు కట్టుకుందామని డ్యూటీ కి ఒక నెల రోజుల సెలవుపై ఫిబ్రవరి 5 తేదీన ఇచ్చోడ కు వచ్చానని...తీరా ప్లాట్ దగ్గరికి వెళ్లి చూసేసరికి...ప్లాట్ ముందు విద్యుత్ శాఖ అధికారులు నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ...పిల్లర్ ఏర్పాటు చేసి డి.టి.ఆర్.ఫిట్ చేశారని...నేను సమీపంలో ఉన్న కాలనీ వాసులను విచారించగా...మీకు లో వోల్టేజి వస్తుందని...విద్యుత్ శాఖ వారు.. కాలనీ లోని 18 మంది దగ్గర నుండి 10000 చొప్పున 180000 తీసుకుని.. కొత్త డి.టి.ఆర్.ఫిట్ చేశారని తెలిపారని.....ఆ డి.టి.ఆర్. నా ప్లాట్ ముందర పిల్లర్ పై .ఫిట్ చేశారని ....నా ఫ్లాట్ దగ్గర ఇల్లు లేవని లో వోల్టేజి ఎలా వస్తుందని... ఇదే విషయం స్థానిక ఇంచార్జి ఏ. ఈ. జాదవ్ రాజు ని కలిసి వివరించగా ఆయన దురుసుగా మాట్లాడినట్లు ...ఆవేదన వ్యక్తం చేశాడు...అనంతరం కలెక్టరేట్ లో జరిగిన జిల్లా ఉన్నతాధికారుల గ్రీవెన్స్ లో 16/02/2026 వినతి పత్రం ఇవ్వగా ...కలెక్టర్ స్పందించి అక్కడ ఉన్న




విద్యుత్ శాఖ ఆదిలాబాద్ ఎస్. ఈ .ఆఫీసు ఏ.డి కి నా పిర్యాదు సిఫార్సు చేయడం జరిగింది...ఆయన 2 రోజులలో మా విద్యుత్ శాఖ అధికారులు వచ్చి ఎంక్వైరీ కి వస్తారని చెప్పడం జరిగిందని..అదే రోజు జిల్లా ఉన్నత విద్యుత్ శాఖ అధికారి ఎస్. ఈ.ని కూడా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని...15 రోజులవుతున్న ఈరోజు వరకు ఏ ఒక్క విద్యుత్ అధికారి వచ్చి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని...ఒకరోజు ఇచ్చోడ ఇంచార్జి ఏ. ఈ.....విద్యుత్ శాఖ లో పనిచేస్తున్న ఒక వ్యక్తి ని నా ప్లాట్ వద్దకు ,డి. టి.ఆర్.వేసిన చోటకు పంపి.. డి టి ఆర్ వేరే చోటికి మార్చాలంటే 1 లక్ష రూపాయల ఖర్చు అవుతుందని చెప్పడం జరిగిందని ... నా అనుమతి లేకుండా వేసిన డి.టీ.ఆర్.ను వేరే చోటికి మార్చాలంటే 1 లక్ష రూపాయలు నేను ఎక్కడి నుండి తెచ్చి ఇవ్వాలని.... ఏకపక్ష ధోరణితో వెళుతున్న... ఇన్చార్జి ఏ. ఇ. రాజు గారి పై చర్యలు తీసుకోవాలని .... దేశానికి సేవ చేస్తున్న నాలాంటి వారికి ఇంత ఇబ్బందులు అవుతున్నప్పుడు.. సామాన్య ప్రజలకు ఎంత ఇబ్బంది అవుతుంది....వారికి న్యాయం జరగడం ఎలా.... నాకు మార్చి 7 తేదీ వరకు మాత్రమే సెలవులు ఉండడం తో నేను చాలా మానసిక ఒత్తిడికి గురి అవుతున్నానని...అందుకే ఈరోజు ఆదిలాబాద్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగిందని...ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని ... ఆర్మీ జవాన్ ముండే సచిన్ ఆవేదన వ్యక్తం చేశాడు..

## జిల్లా కేంద్రాల్లో ఒక రోజు

# శిక్షణ కార్యక్రమం

.

–వార్డు సభ్యులు, సర్పంచులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లు అందరికీ జిల్లా కేంద్రాల్లో ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలి.. వారి విధులు, బాధ్యతలకు సంబంధించి అవగాహన కల్పించడంతో పాటు ప్రింటెడ్ మెటీరియల్ వారికి అందించాలి...

– సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి. వ్యవసాయ పంప్ సెట్లకు బదులు సోలార్ పంప్ సెట్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి.. సోలార్ మోటార్లతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. ఇళ్లపైన సోలార్ ప్లాంట్లు అమర్చుకోవడం.. సోలార్ విద్యుత్ వాడుకోవటం తో పాటు గ్రిడ్ కు కనెక్ట్ చేయడం ద్వారా వచ్చే ఆదాయంపై అన్ని గ్రామాల్లో విద్యుత్ శాఖ అవగాహన కల్పించాలి...

గ్రామ, వార్డు సభల్లో నూతనంగా ఇచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలి. వాటితో గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయి కలిగిన లబ్ధిని ప్రజలకు వెల్లడించాలి..

రాష్ట్రంలో ఉన్న 35 ప్రభుత్వ మెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలి. పీహెచ్సీలు, సీహెచ్సీలు, ఇతర స్థానిక వైద్య సంస్థలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలకే రిఫర్ చేయాలి.. మెడికల్ కళాశాలల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు, వైద్య విద్యార్థులు, వైద్యులు, ప్రొఫెసర్లు ఉన్నారు.. వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలి....

ప్రతి ప్రభుత్వ పథకం లబ్ధిదారుల ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నైజేషన్) చేపట్టాలి.. అర్హులకు కచ్చితంగా లబ్ధి జరగాలి. అదే సమయంలో అనర్హులు లబ్ధిపొందకూడదు. ఆసరా పింఛన్లలో ముఖ గుర్తింపు చేపట్టడంతో 3 లక్షల మంది అనర్హుల పేర్లు తొలగించగలిగాం.. సాంకేతికతను సరిగా వినియోగించుకోకపోవడంతోనే ఇంత పెద్ద సంఖ్యలో అనుచిత లబ్ధి పొందారు.

–రవాణా శాఖ డాటా ఆన్లైన్ పూర్తి చేయాలి. పాఠశాలలు బస్సులు, ఇతర వాహనాలకు ఫిట్నెస్ పరీక్షలు సక్రమంగా నిర్వహించాలి. ఆర్టీసీ బస్సు డ్రైవర్లతో పాటు లారీలు, ఇతర సరకు రవాణా వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించాలి. ఎక్కువ సంఖ్యలో డ్రైవర్లు కలుసుకునే చోట్లనే ఈ శిబిరాలు ఏర్పాటు చేసి వారికి పరీక్షలు నిర్వహించాలి..

– రహదారులపై భారీ స్థాయిలో గుంతలు, ప్రమాదం జరిగే స్థలాల వివరాలు తెలుసుకునేందుకు వాట్సాప్ నెంబర్ ను రవాణా శాఖ ఇవ్వాలి. ఆ నంబర్కు వచ్చే సమాచారం ఆధారంగా అక్కడ మరమ్మతులు చేపట్టడం, ఇతర జాగ్రత్తలు తీసుకోవడం చేయాలి.

– ఓఆర్ఆర్, ఓఆర్ఆర్ సర్వీసు రోడ్ల వెంట భారీగా చెత్త, ఇతర నిర్మాణ వ్యర్థాలు డంప్ చేస్తున్నారు. వ్యర్థాలను తీసుకువచ్చే వాహనాలను పట్టుకొని జరిమానాలు విధించాలి. కేసులు పెట్టాలి. ఓ ఆర్ ఆర్ ఏజెన్సీని బాధ్యులను చేయాలి .

–మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లించాలి. పిల్లలకు పోషకాహారం అందాలి. అందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి.

– మూడు కార్పొరేషన్లతో పాటు నగరాలు, పట్టణాల్లోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, బాయ్స్, గరల్స్ హాస్టళ్ల వివరాలు నమోదు చేసుకోవాలి. ఆయా హాస్టళ్ల ఏర్పాటుకు అనుమతులు, వాటిపై పర్యవేక్షణ ఉండాలి. వాటి యాజమాన్యాలకు జవాబుదారీతనం ఉండాలి...

– పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్, ఈ–సిగరెట్ల వినియోగం జరిగితే అందుకు ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు బాధ్యత వహించాలి.. ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల, కళాశాలల్లో సబ్జెక్ట్ టీచర్స్, పీఈటీ ఎలా ఉంటారో అలానే సైకాలజిస్ట్ ఉండేలా చూడాలి...

– వ్యవసాయ శాఖ భూసార పరీక్షలు చేపట్టి సకాలంలో రైతులకు వాటి సమాచారం అందజేయాలి.. ఏ భూమిలో ఏ పంట బాగా పండుతుంది అనే విషయం రైతులకు తెలియజేయాలి.. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసేలా అన్నదాతలను ప్రోత్సహించాలి...పంట మార్పిడి, పంటల వైవిధ్యత ప్రయోజనాలను వివరించాలి..

–యూరియా యాప్లో కొంత గందరగోళం ఉన్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. దానిని సులువుగా వినియోగించేలా మార్పులు చేయాలి.. నానో యూరియా ఉపయోగాలను క్షేత్రస్థాయిలో ప్రదర్శన ద్వారా రైతులకు చూపించాలి...

– వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ పరస్పరం సమన్వయంతో ముందుకు సాగాలి. పంటలు వేసే మొదలు పంట ఉత్పత్తుల అమ్మకం వరకు సరైన కార్యాచరణ ప్రణాళిక ఉంటేనే ఇబ్బందులు ఎదురుకావు. ఈ విషయంలో ఈ రెండు శాఖలు పరస్పర సహకారంతో ముందుకుసాగాలి.

–కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో పంటల వైవిధ్యతకు ఉన్న అవకాశాలపై నివేదిక సమర్పించాలి...

# మస్తిష్కంపై మత్తు పదార్థం

**మత్తు పదార్థాలకు కేరాఫ్ చర్ల, ప్రధాన అడ్డా**

**- యువత గతి తప్పుతోంది**

**-నరనరాన మత్తు పదార్థాలే ౧౧ గుప్పు మంటున్న గంజాయి జాడలు**

**-మదకద్రవ్యాలే లోకంగా జీవనం గడుపుతున్న యువత**

**-స్మశాన వాటికల్లో ,నిర్మానుష అటవీ ప్రాంతాల్లో గంజాయి అడ్డాలు**

**-బడి పిల్లలకు పాకిన మత్తు పదార్థాలు**

**-మత్తులో చిత్తవుతున్న కుర్ర కారు**

**- పిచ్చి చేష్టలతో వెర్రిపుంతలు**

*ఒళ్ళు హూనమయ్యేలా నరనరానా మత్తు పదార్థాలను మాదక ద్రవ్యాలను తలకెక్కించుకుంటుంది గంజాయి మత్తు రిమ్మతో విచక్షణ కోల్పోతుంది యువత, నిత్యం మద్యంతో పాటు మాదక ద్రవ్యాలను సేవిస్తున్న చర్ల మండల యువత గంజాయి కి భానిసై బ్రతుకుతుంది కుటుంబానికి భారమౌతు దూరం అవుతుంది మత్తు అనే నడి సంద్రంలో పయనిస్తున్న ఓ యువత ఎటు వైపు నీ పయనం....?*

చర్ల, మార్చి 3 (విజన్ ఆంధ్ర): చదువులకు దూరమై మత్తు పదార్థాలకు దగ్గరే యువత మత్తు లోకంలో నిద్రపోతుంది గత కొంతకాలంగా చర్ల మండలంలో మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు యువతరంపై ఘోర ప్రభావం చూపిస్తున్నాయి, ఉదయం నిద్ర లేచింది మొదలు అదే ధ్యాసగా యువత మత్తులో తూలుతోంది. మత్తు పదార్థాలు సేవించే యువత మొత్తం ఒక చోట సిట్టింగ్ లతో సమయం హృదా చేసుకుంటూ కన్న వారికి ఊరీ మనుషులకు దూరంగా ఎవ్వరికి కనీంచని వింత లోకం లో జీవిస్తున్నారు, ఒకరి నుంచి మరొకరికి మత్తు పదార్థాలు సప్లై చేసుకుంటూ గంజాయి వంటి మాదకద్రవ్యాలను మెదడుకెక్కించి మైండ్ పాడు చేసుంకుంటున్నారు, యువత మస్తిష్కంపై మత్తు పదార్థం తీవ్ర ప్రభావం చూపిస్తూ దక్షణ కూలిపోయే విధంగా మనిషిని తయారు చేస్తుంది మత్తు పదార్థం మాదకద్రవ్యం

–ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుండి గంజాయి సప్లై అవుతున్నట్లు సమాచారం

పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్గడ్ పల్లె ప్రాంతాల నుంచి చర్ల ప్రాంతానికి గంజాయి పుష్కలంగా రవాణా అవుతున్నట్లు ఇక్కడ యువత ఒక్కొక్కరిగా దానిపై మోజు పెంచుకొని బానిస అవుతున్నట్లు తెలుస్తోంది. అడవి ప్రాంతం నుంచి గంజాయి ఈ ప్రాంతానికి రవాణా అవుతున్నట్లు ఒక ముఠా యువతను ఎరగా వేస్తూ గంజా వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం

–స్మశాన వాటికల్లో ,నిర్మానుష అటవి ప్రాంతాల్లో గంజాయి అడ్డాలు

పగలు ప్రజల సంచారం చేయని ప్రాంతాలలో గంజాయి బ్యాచ్ సిట్టింగులు వేస్తున్నట్లు చీకటి పడిందంటే ప్రధాన అడ్డాలుగా మామిడి తోటలు, జూనియర్ కళాశాల మైదానం, స్మశాన వాటిక, గుట్టుచప్పుడు కాకుండా హాస్టల్ భవనాలపై మత్తు పదార్థాలను గంజాయి వంటి మాదకద్రగాలను యదేచ్ఛగా సేవిస్తున్నారు. మత్తు పదార్థాలకు బానిసై బైకులపై ముగ్గురు నలుగురు వుంటూ చర్ల మండల ప్రధాన కేంద్రాలలో హల్చల్ చేస్తున్నారు కొందరు ఆకతాయిలు,

–బడి పిల్లలకు పాకిన గంజాయి మత్తు

తరగతి గదిలో పుస్తకాలతో కాలక్షేపం చేసే విద్యార్థులు సైతం మత్తు పదార్థాలకు బానిసవుతూ తరగతి గదిలోకి గంజాయి వంటి మాదకద్రకాలను బ్యాగుల్లో మోస్తున్నారు వారి ఉజ్వల భవిష్యత్తును అయోమయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు అందుకు నిదర్శనం కొంతకాలం క్రితం ఒక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి గంజాయి సేవించి పాఠశాలకు రావడం గమనార్హం .

– పట్టణ సంస్కృతి పల్లెలకు పాకింది


ముంబై ఢిల్లీ హైదరాబాద్ వంటి పట్టణాలను బ్రౌన్ షుగర్ గంజాయి మైఫా వంటి మత్తు పదార్థాలు రాజ్యమేలుతున్నవి. అటువంటిది నేడు చర్ల వంటి పచ్చని పల్లె సీమలకు ప్రమాదకర గంజాయి ప్రవేశించింది, యువత నాడీ తెలుసుకొని వారి అలవాట్లను దారిమలించే విధంగా ఈ గంజాయి నేడు పల్లె పల్లెనా రాజమౌతుంది యువత తలలో మత్తు మందు పురుగుల తిరుగుతుంది పిచ్చి వాళ్లను చేస్తుంది కొత్త లోకంలో చిత్తు చేస్తుంది

మత్తు పదార్థాలు నుంచి బయటపడటం

మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకి అలవాటు పడ్డ యువత సన్మార్గంలో నడిస్తే మత్తు ప్రాంతాలకు స్వస్తి చెప్పవచ్చు ఉదయాన్నే నిద్ర లేచి కాసేపు వాకింగ్ చేసి ధ్యానం చేసినట్లయితే మేదడు పై ఒత్తిడి తగ్గి ప్రశాంతత కలిగిస్తుంది. సాయంకాలం సమయంలో కబడ్డీ, కో కో, వాలీబాల్ ,ఫుట్బాల్ వంటి క్రీడలు మనిషిలో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. అధికంగా నీరు తాగితే ఆరోగ్యంతో పాటు కొన్ని అలవాట్లకు స్వస్తి చెప్పవచ్చు. కుటుంబ సభ్యులతో బంధువులతో ఎక్కువ సమయం గడిపితే బంధాలు బలపడతాయి వ్యసనాలు సన్నబడతాయి, ప్రతిరోజు ఏదో ఒక పుస్తకం కానీ వార్తాపత్రికలు కానీ చదివితే మన దృష్టి అక్షరాల వైపు మళ్లీ ఆలోచన సరళిలో మార్పు వస్తుంది. ఆహార అలవాట్లు కూడా ప్రణాళిక బద్ధంగా తీసుకున్నట్లయితే శారీరక ఆరోగ్యం మన సొంతం అవుతుంది. ముఖ్యంగా మత్తు పదార్థాల బారిన పడి బయటకు రాలేని వారిని ప్రత్యేక డాక్టర్ల కౌన్సిలింగ్ ల ద్వారా వారి ఆలోచన విధానాన్ని మార్చి నూతన ఆరోగ్యవంతమైన వ్యక్తులుగా మనల్ని మనం మలుచుకోవచ్చు.

జి లక్ష్మణ్ కుమార్,చర్ల






ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

బుధవారం, మార్చి 4 - 2026

# ప్రజాపాలన - ప్రగతిపాలనపై సమీక్ష..!



- దిశ నిర్దేశం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి - సమీక్షలో పాల్గొన్న వరంగల్ కలెక్టర్ సత్యశారద

2లో

## సంప్రదాయాలకు ప్రతీక...

# ప్రభ బండ్లు

- కుడా చైర్మన్ ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి



2లో

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో..

# ఇసుక అక్రమ తవ్వకాలు ..



- ఇందిరమ్మ ఇళ్లు అభివృద్ధి పేరిట దందా

- లారీలు టిప్పర్ల ద్వారా అక్రమ రవాణ

- ఫిర్యాదు చేస్తే బెదిరింపులకు

దిగుతున్న అక్రమార్కులు

2లో

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్ష





**దిశ నిర్దేశం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి**
**పాల్గొన్న కలెక్టర్ సత్యశారద**

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి03(విజన్ ఆంధ్ర) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" అమలుపై హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం జిల్లాల కలెక్టర్లతో జరుగుతున్న సమావేశంలో పాల్గొన్న వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు తెలిపారు నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి. గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలి ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలి.. తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలి.మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలి 99 డేస్ ప్రోగ్రాం లో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అధికారులు పాల్గొన్నారు.

# సంప్రదాయాలకు ప్రతీకగా ప్రభ బండ్లు



## కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి
## ప్రభ బండి ని ప్రారంభించిన ఇనగాల



**వరంగల్ మార్చి03(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా కేంద్రంలోని గీసుగొండ మండలంలోని కొమ్మాల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, ఆత్మకూరు మండలం అక్కెంపేట గ్రామంలో సర్పంచి ముద్దం సాంబయ్య ద్వారా ముస్తాబు చేసిన "ప్రభ బండి" ని హన్మకొండ డిసిసి అధ్యక్షులు మరియు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే కొమ్మాల జాతరలో ప్రభ బండ్ల ఊరేగింపు అత్యంత విశిష్టమైనది. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.గ్రామ ప్రజలు ఇంతటి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయం.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, ప్రభ బండికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వరంగల్, నర్సంపేట
# ప్రధాన రహదారి ట్రాఫిక్ మళ్లింపు

**వరంగల్ /గీసుకొండ ఫిబ్రవరి03(విజన్ ఆంధ్ర)**
వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని ప్రసిద్ది గాంచిన కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం జాతరలో భాగంగా ప్రభ బండ్ల దృష్ట్యా వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై తాత్కాలిక ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్టు ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ తెలిపారు. సి ఐ తెలిపిన వివరాల ప్రకారం గత ఏడాదిని దృష్టిలో పెట్టుకొని ఈ సారి ట్రాఫ్ఫక్ సమస్యలు తలెత్తకుండా నేటి సాయంత్రం 4 గంటల నుంచి రేపు రాత్రి వరకు మార్పులు కొనసాగుతాయని తెలిపారు.

## వరంగల్ వయా నర్సంపేట

వరంగల్ నుంచి నర్సంపేటకు వెళ్లే వాహనాలు క్రింది మార్గాన్ని అనుసరించాలి : మచ్చాపూర్, పల్లరిగూడ, మొండ్రాయి, కొత్తపల్లి, ఉప్పరపల్లి, కోనాపురం, చెన్నారావుపేట గ్రామాల మీదుగా నర్సంపేట చేరుకోవాలి.

## నర్సంపేట వయా వరంగల్




నర్సంపేట నుంచి వరంగల్ వైపు వచ్చే వాహనాలు : గిర్నిబావి, నాచనపల్లి, లక్ష్మీపురం, ఎల్కుర్తి, మచ్చాపూర్, మార్గం ద్వారా వరంగల్ చేరుకోవాలి. జాతర వేళ భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఈ మార్పులు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ తెలిపారు.

# ఉపాధి హామీ
# కూలీలతో హోలీ సంబరాలు

**గణపురం, ఫిబ్రవరి03(విజన్ ఆంధ్ర) :** గణపురం మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలతో మంగళవారం హోలీ సంబరాలను సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కుమ్మరి కుంటలో చేపల కుంట పనులు జరుగుతుండగా అదే ప్రదేశంలో ఉపాధి కూలీలు సర్పంచ్ తో మమేకమై సంబరాలు జరుపుకున్నారు. కులాలకు అతీతంగా ముస్లింలు సైతం హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ తవ్వకాలు

ఇందిరమ్మ ఇళ్లు, అభివృద్ధి పనుల పేరిట దందా

లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా

ఫిర్యాదులు చేస్తే బెదిరింపులకు దిగుతున్న అక్రమార్కులు

నిత్యం రూ. కోట్ల విలువ చేసే ఇసుక పక్కదారి

దెబ్బతింటున్న భూగర్భ జలాలు





**వరంగల్ మార్చి03(విజన్ ఆంధ్ర) :** ఉమ్మడి జిల్లాలో ఇసుక తవ్వకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. అధికారుల పట్టింపు లేకపోవడంతో దళారులు రెచ్చిపోతున్నారు. అనుమతులు ఉన్నా లేకున్నా నదులు, వాగులను వదిలి పెట్టడం లేదు. ఎక్కడికక్కడ నేతల మద్దతుతో యథేచ్ఛగా తవ్వకాలు చేస్తున్నారు. అడ్డు వచ్చిన గ్రామస్తులతో పాటు అధికారులను బెదిరింపులకు గురిచేస్తున్నారు. వినని అధికారులను బదిలీ చేయిస్తూ సహకరించే అధికారులను తెచ్చుకుంటున్నారు. ఇందిరమ్మ, ఇతర అభివృద్ధి పనుల కోసం అనుమతులు తీసుకుంటూ కెపాసిటికి మించి తవ్వకాలు చేస్తున్నారు. వాగుల్లో తవ్వకాలు చేయడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని రైతులతో పాటు గ్రామస్థులు అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకునేవారే కరువయ్యారు.

## గోదావరి పరీవాహక ప్రాంతాల్లో తవ్వకాలు..

ఉమ్మడి జిల్లా పరిధిలోని గోదావరి పరీవాహక ప్రాం తాల్లో ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇసుక తవ్వకాలు చేపడుతున్నారు. మహదేవపూర్, ఏటునాగారం, మంగపేట, వెంకటా పూర్, వాజేడు మండలాల పరిధిలో తవ్వకాలకు ఈ సంస్థకు అనుమతి ఇచ్చింది. మానేరు నదిలో కూడా తవ్వకాలకు అనుమతులు ఇచ్చారు. కొన్ని పాయింట్ల వద్దనే నిర్ణీత సంఖ్యలో తవ్వకాలు చేయాలని అధికారులు సూచించారు. గోదావరి వెంట క్యూబిక్ మీటర్ల చొప్పున ఇసుక తవ్వకాలు చేస్తున్న కాంట్రాక్టర్లు కెపా సిటీకి మించి తరలిస్తున్నారు. నిత్యం లారీలు, టిప్పర్ల ద్వారా ఇసుక సరఫరా చేస్తున్నారు. అనుమతులు ఉన్న చోటనే కాకుండా గోదావరిలో ఇతర ప్రాంతా ల్లోనూ తవ్వకాలు చేపడుతున్నారు. లారీల్లో ఎక్స్ ట్రా బకెట్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారు. గోదావరి వెంట ఇచ్చిన తవ్వకాలకు అనుమతులను పలు సంఘాలకు కేటాయిస్తూనే కాంట్రాక్టర్లు మాత్రం ఇసుకను తరలిస్తున్నారు. నిత్యం వందలాది వాహ నాల ద్వారా ఇసుక పలు జిల్లాలతోపాటు హైదరా బాద్ కు తరలిస్తున్నారు. మహదేవపూర్, వెంకటా పూర్, వాజేడు మండలాల పరిధిలో ఇసుక తవ్వకాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కాళేశ్వరం బ్యారేజీ వద్ద కూడా తవ్వకాలు చేస్తున్నారు. బ్యారేజీ వద్ద ఇసుక మేటలు వేశాయన్న కారణాలతో ఎక్కువ మొత్తంలో ఈ తవ్వకాలు చేస్తున్నారు. ఈ తవ్వకాలకు అనుమతి ఇచ్చిన అధికారులు, తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ పట్టించుకోవడం లేదు. అటువైపు ఏ అధికారి కూడా కన్నెత్తి చూడటం లేదు. ఎవరైనా గ్రామస్తులు, అధికారులు అడ్డుకుంటే బెదిరింపులకు పాల్పడుతు న్నారు. కొన్నిచోట్ల దాడులకు దిగుతున్నారు. డివిజన్ జిల్లా అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఒత్తిళ్లు వస్తే కొన్ని ట్రాక్టర్లు, టిప్పర్లను, లారీలను సీజ్ చేసి వదిలివేస్తున్నారు. భారీ ఎత్తున డబ్బులు వసూలు చేస్తూ సహకరిస్తున్న అధికారులు, నేతలకు నెలవారి మామూళ్లు ముట్టజెప్పుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల అనుమతులతో..

ఉమ్మడి జిల్లా పరిధిలో గోదావరే కాకుండా ఆకేరు, చలివాగు ఇతర వాగుల్లో కూడా ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లు, ఇతర పనుల కోసం ఆయా మండలాల పరిధిలో తహసీల్దార్ల పరిధి లో అనుమతులు తీసుకొని తవ్వకాలు చేస్తున్నారు. అనుమతులకు మించి తవ్వకాలు చేస్తున్నారు. ఒకే అనుమతిపై పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ఇసుక తరలింపు చేస్తున్నారు. అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో ఇళ్ల నిర్మాణం జరగడంతో ఇసుకకు డిమాండ్ పెరిగింది. టన్నుకు రూ.1500 నుంచి రూ.3వేల వరకు ధర పలుకు తుంది. ఆయా మండలాల పరిధిలోని తవ్వకాలు చేస్తున్న వారు ట్రాక్టర్, టిప్పర్ల వారీగా నెలవారి మామూళ్లు ముట్టజెప్పుతున్నారు. అందరూ సహక రించే విధంగా చూసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాల తో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. ఆకేరు, చలి వాగుల వెంట రైతుల బోర్లలో భూగర్భ జలాలు తగ్గి పంటలు దెబ్బతింటున్నాయి.

## ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం..

ఇసుక అక్రమ తవ్వకాలపై ప్రతీ సోమవారం కలెక్టరే ట్లలో జరిగే ప్రజావాణి లో రైతులతో పాటు పలు సంఘాల నేతలు ఫిర్యాదులు చేస్తున్నారు. తవ్వకాలను అడ్డుకోవాలని కోరుతున్నారు. తహశీల్దార్లు, పోలీసు లు, గనులు, భూగర్భ శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారు లకు ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. కొంతమంది ఈ తవ్వకాలపై గ్రీన్ ట్రిబ్యునల్ తో ఉన్నతాధికారు లకు గతంలోనే ఫిర్యాదు చేశారు. అనుమతులు ఇచ్చే అన్ని శాఖల అధికారులు అక్రమ తవ్వకాలపై దృష్టి పెట్టి అడ్డుకుంటే తప్ప ఆగే పరిస్థితి లేదు. అధికారులు మాత్రం తమ పరిధిలో చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొనడం గమనార్హం

# వడ్లకొండలో హోలీ సంబరాల్లో పాల్గొన్న సర్పంచ్ డెక్క సునీత -కుమారస్వామి







**పర్వతగిరి, మార్చి 3 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండలం వడ్లకొండలో హోలీ పండుగ పురస్కరించుకొని యువకులు గ్రామస్తులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్న వడ్లకొండ సర్పంచ్ డెక్క సునీత-కుమారస్వామి, మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్-దివ్య దంపతులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఆనందోత్సాహాల మధ్య రంగుల పండుగను జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలసి రంగులు చల్లుకుంటూ, ఐక్యత -- స్నేహభావం -- సామరస్యాన్ని ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించారు. ప్రజలతో మమేకమై, వడ్లకొండ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పలువురు స్థానిక నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.











# డ్రైవర్ల పోరాటానికి ఫలితం

**జీతభత్యాలపై చర్చలు సఫలం**

**నూతన వేతనాల ఒప్పందం ఖరారు**

**వరంగల్ / నర్సంపేట మార్చి03(విజన్ ఆంధ్ర):** డిసెంబర్ 2025తో ముగిసిన పాత వేతనాల ఒప్పందానికి కొనసాగింపుగా నర్సంపేట పట్టణంలో హైర్ బస్ డ్రైవర్ల జీతభత్యాలపై యాజమాన్యం--డ్రైవర్స్ యూనియన్ మధ్య జరిగిన చర్చలు ఫలప్రదంగా ముగిశాయి. డ్రైవర్ యూనియన్ నాయకులు ఇచ్చిన డిమాండ్ నోటీసు నేపథ్యంలో ఇరు వర్గాలు నూతన వేతనాల ఒప్పందాన్ని ఖరారు చేశారు. నూతన ఒప్పందం ప్రకారం పల్లె వెలుగు డ్రైవర్‌కు 15 రోజులకు రూ.18,500, ఎక్స్ప్రెస్ డ్రైవర్‌కు 15 రోజులకు రూ.20,500 వేతనం నిర్ణయించారు. టెంపరరీ డ్రైవర్లకు పల్లె వెలుగు బస్సుకు రోజుకు రూ.1,250, ఎక్స్ప్రెస్ బస్సుకు రోజుకు రూ.1,400 చెల్లించనున్నారు. దసరా పండుగ సందర్భంగా కనీసం ఒక సంవత్సరం సీనియారిటీ ఉన్న ప్రతి డ్రైవర్‌కు రూ.2,000 బోనస్ ఇవ్వాలని అంగీకరించారు. క్లీనర్లకు నెలకు రూ.4,500 వేతనం ఖరారు చేశారు.ఈ అగ్రిమెంట్ 01-01-2026 నుండి 31-12-2028 వరకు అమల్లో ఉంటుంది. ఇకపై ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రస్తుత వేతనాలపై 10 శాతం పెంపు ఇవ్వాలని ఒప్పందంలో స్పష్టంగా పేర్కొన్నారు.



కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగిశెట్టి ప్రసాద్, తెలంగాణ హైర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు లక్కం ప్రభాకర్ సహా యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. డ్రైవర్ యూనియన్ తరపున అధ్యక్షుడు నల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కందికొండ రాజు, ప్రధాన కార్యదర్శి కట్ల ప్రశాంత్, కోశాధికారి ఎరుకల రాజు తదితరులు హాజరయ్యారు.

## సురక్షితంగా, సాంప్రదాయబద్ధంగా హోళీ జరుపుకోవాలి

**వరంగల్ /పర్వతగిరి మార్చి03(విజన్ ఆంధ్ర) :** పర్వతగిరి మండలం ప్రజలకు పోలీసు శాఖ కీలక సూచనలు . హోళీ పండుగను ఆనందోత్సాహాలతో పాటు బాధ్యతతో, పరస్పర గౌరవాన్ని పాటిస్తూ జరుపుకోవాలి. పర్యావరణ హితమైన సహజ రంగులను మాత్రమే వినియోగించాలి.ఇతరుల అభిమతానికి విరుద్ధంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలకు దూరంగా ఉండాలి. హోళీ చందా పేరుతో బలవంతపు వసూళ్లు చేయరాదు, అలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటాము.మద్యం సేవించి వాహనాలు నడపకూడదు. మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడును. ట్రాఫిక్ నిబంధనలు పాటించి, అతివేగంగా వాహనాలు నడుపరాదు, మైనర్లు వాహనాలు నడుపరాదు.అలాగే చెరువులు, కుంటలు, కాలువల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. శాంతియుత వాతావరణంలో హోళీ పండుగను సురక్షితంగా జరుపుకుని పోలీసు శాఖకు సహకరించాలని తెలిపారు.



## కోడిపందాల నిర్వాహకులు అరెస్టు

**వరంగల్ మార్చి03(విజన్ ఆంధ్ర):** తొర్రూరు మండలంలోని గుంటూరు గ్రామ శివారులో కోడిపందాల నిర్వాహకులను అరెస్టు చేసినట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు. ఎస్సై వెల్లడించిన వివరాల ప్రకారం ఈరోజు మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుర్తూరు గ్రామ శివారులో గల మామిడి తోటలో కోడిపందాలను నిర్వహిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేయగా కోడి పందాలు నిర్వహిస్తున్న, నలుగురు వ్యక్తులతో పాటు రూ. 65,400, 17 కోళ్లు, 4 సెల్ ఫోన్లు, 3 మోటర్ సైకిల్లు, ఒక బొలెరో వాహనం ను సీజ్ చేసి నిర్వాహకుల మీద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.



# వరంగల్ కమిషనరేట్ లో హోళీ సంబరాలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి03(విజన్ ఆంధ్ర) :**వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో హోళీ పండుగ సంబరాలు మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకున్నారు. బ్యాండ్ వాయిద్యాల మధ్య అధికారులు, సిబ్బంది కమిషనర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కు అధికారులు, సిబ్బంది రంగులు చల్లి శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ దంపతులతో పాటు అధికారులు, సిబ్బంది తీన్మార్, నాగిన్ డాన్సతో సందడి చేశారు.హోళీ పండుగ ఐక్యతకు ప్రతీక అని, అందరూ శాంతి, సంతోషాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీలు, ఏసీపీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సైనైడ్ కంటే ప్రమాదకరం గడ్డి మందు

**పారా క్వాట్‌ను వెంటనే బ్యాన్ చేయాలి**

**గడ్డి మందు నిషేధంపై కేంద్ర మంత్రులను కలుస్తాలి**

**గడ్డి మందు రద్దు వరకూ నా పోరాటం కొనసాగిస్తా**

**ఐఎంఏ సదస్సులో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి03(విజన్ ఆంధ్ర):**హైదరాబాద్, కోటిలోని ఐఎంఏ కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కిషన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వైద్యులు హాజరయ్యారు. గడ్డి మందు (పారా క్వాట్) వల్ల జరుగుతున్న మరణాలు, భూమి సారంపై పడుతున్న దుష్ప్రభావాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,"గడ్డి మందు సైనైడ్ కంటే ప్రమాదకరం అని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ఇది రైతులకు మాత్రమే కాకుండా రానున్న తరాలకు కూడా ముప్పుగా మారిందని పేర్కొన్నారు.. గడ్డి మందు భూమి సారాన్ని నాశనం చేస్తోంది. ప్రజలకు తెలియక అనేక మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు" అని రెండు మూడు చుక్కలు శరీరంలోకి వెళ్తేనే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గడ్డి మందును పూర్తిగా నిషేధించే వరకు తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ విషయమై అన్ని రాజకీయ పార్టీల ఎంపీలతో కలిసి ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేసి, వారి సంతకాలు సేకరించి కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేస్తానని తెలి పారు. ముఖ్యంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రులను కలిసి గడ్డి మందును నిషేధించేలా ఒత్తిడి తీసుకొస్తానని స్పష్టం చేశారు.ఇంతకుముందు వరంగల్‌కు సీజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ మంజూరు చేయించేందుకు ఎంపీల సంతకాలతో కేంద్రాన్ని ఒప్పించగలిగామని గుర్తు చేసిన ఎంపీ డా.కడియం కావ్య, అదే తరహాలో ఇప్పుడు గడ్డి మందు నిషేధం కోసం కూడా పోరాటం చేస్తానన్నారు. కొన్ని కంపెనీలు తమ ఉత్పత్తులపై 'ఐఎంఏ సర్టిఫైడ్' అని ప్రచారం చేస్తున్నాయని, వాస్తవానికి ఐఎంఏ ఈ మందును వ్యతిరేకిస్తోందన్న విషయం ప్రతి రైతుకు, ప్రతి గ్రామానికి చేరేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీ సూచించారు. గడ్డి మందును వెంటనే నిషేధించాలని, రైతులకు ప్రత్యామ్నాయ సురక్షిత పద్ధతులు సూచించాలని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సదస్సు ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.ఈ సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎంపీ వినోద్, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, డాక్టర్ అశోక్, ద్వారకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సిరబోయిన నర్సయ్యకు పలువురి నివాళి



**వర్ధన్నపేట, మార్చి 3 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజకవర్గం, వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిరబోయిన రాజు తండ్రి సిరబోయిన నర్సయ్య మరణించినందున వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోశాల వెంకన్న గౌడ్,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య లు దమ్మన్నపేట లోని సిరబోయిన రాజు నివాసం వద్ద నర్సయ్య గారి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ దుబ్బ అంజయ్య, మార్కెట్ డైరెక్టర్ అల్లా చిన్న కొమురయ్య,మండల పార్టీ సీనియర్ నాయకులు మరుపట్ల సాయికుమార్, అబిడి సోమిరెడ్డి,మెరుగు రమేష్, లింగా రాజు,మెరుగు రాజాలు,దుబ్బ యాకయ్య, రంజిత్,దుబ్బ ఎల్లయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు టోపీల పంపిణీ



**వరంగల్, మార్చి 3 ( విజన్ ఆంధ్ర):**వరంగల్ రామన్నపేట లోని డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు చంద్రగ్రహణం విడిచినంతలో భాగంగా అలాగే వేసవికాలంలో రోడ్లపై కూరగాయలు, పండ్లు,తిను బండారాలు అలాగే వివిధ రకాల రోజువారి వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్న వారికి ఎండాకాలంలో రక్షణగా ఉండడానికి గాను మానవతా దృక్పథంతో ఉచితంగా 20 మందికి టోపీలు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ ఏ .రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వృద్ధులు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండడం శ్రేయస్కరమని అన్నారు. ఎండాకాలం చెమట ఎక్కువగా వస్తుంది కావున నీరు ఎక్కువ మోతాదులో తీసుకొని త్రాగడం చాలా మంచిది. ముఖ్యంగా బయటి ఆహారం ఏమి తినకుండా ఉండటం చాలా శ్రేయస్కరం. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రష్టి డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ తోపాటు ఆర్గనైజర్ శ్రవణ్, సభ్యులు రామ శ్రీనివాస్, రాజేష్, శైలజ , వీరనారాయణ స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగ సుబ్రహ్మణ్యేశ్వరుడికి సప్తవర్ణ అభిషేకం..




## స్వామివారికి హోలీ ప్రత్యేక పూజలు..

**వరంగల్ /,గీసుగొండ మార్చి 03(విజన్ ఆంధ్ర) :**ప్రసిద్ధి ప్రఖ్యాతిగాంచిన నాగ సుబ్రహ్మణ్యేశ్వరుడికి సప్తవర్ణ అభిషేకం నిర్వహించారు. మండలంలోని ఊకల్ హవేలీ గ్రామంలో కొలువుదీరిన శ్రీ వల్లి దేవసేన సమేత నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో హోలీ పౌర్ణిమను పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శన చార్యులు స్వామివారికి వేద మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా సప్తవర్ణ అభిషేకం నిర్వహించారు.

హోలీ పర్వదినం సందర్భంగా ప్రత్యేక అర్చనలు, మహామంగళహారతులు సమర్పించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో అలంకరించారు. పాలు, పెరుగు, తేనె, పసుపు, కుంకుమ, చందనం తదితర పవిత్ర ద్రవ్యాలతో అభిషేకం చేయగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అనంతరం 10 గంటలకు చంద్రగ్ర హణం మొదలవడంతో ఆలయ తలుపులు మూసివేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప అర్చకులు శ్రీహర్ష, ఆలయ కమిటీ చైర్మన్ తిమ్మాపురం రాజేశ్వరరావు,కోశాధికారి కొత్త గట్టు రాజేందర్,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశంలో పాల్గొన్న కలెక్టర్




**భూపాలపల్లి, మార్చి 03(విజన్ ఆంధ్ర) :**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" అమలుపై డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం జిల్లాల కలెక్టర్లతో జరుగుతున్న సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు, ముఖ్యమంత్రి సలహాదారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు. తదితరులు పాల్గొన్నారు.

# బీసీడిక్లరేషన్ అమలుకు ఇంకెంత కాలం మోసం చేస్తారు

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**వరంగల్ మార్చి 3 ( విజన్ ఆంధ్ర ):** బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసనసభ బిల్లులు ఆమోదించిన తరువాత జరిగిన పార్లమెంటు సమావేశాలలో ఆ అంశంపై ప్రస్తావించని ప్రతి పక్ష నాయకుడు రాహుల్ గాంధీ పంచాయితీ ఎన్నికలు, మునిసిపల్ ఎన్నికలు పూర్తయిన తర్వాత తీరికగా రాబోయే పార్లమెంటు సమావేశాలలో బీసీ కోటా పెంపుపై కాంగ్రెస్ పార్టీ ప్రైవేటు బిల్లు ప్రవేశం పెడుతుందని హైదరాబాదులో ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇండియా కూటమి సభ్యులను కలుపుకొని గతంలో జరిగిన పార్లమెంటు సమావేశాలలోనే బిల్లు ప్రవేశపెట్టేదన్నారు.బిసిలను వంచించడంలో కాంగ్రెస్ బిజెపి దొందు దొందే నన్నారు. దేశ జనగణనలో కుల గణన సక్రమంగా చేసి జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలన్నారు. చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు మహిళా రిజర్వేషన్లలోబీసీ కోటా కల్పించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. రాష్ట్రంలో మొదటి అసెంబ్లీ సమావేశం లోనే చట్టబద్ధమైన హోదాతో మహాత్మా జ్యోతిరావు పూలే బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి సంవత్సరానికి 20 వేల కోట్లు ఐదేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేస్తామని చేసిన వాగ్దానం ఏమైందన్నారు . ఈ బడ్జెట్ సందర్భంగా నైనా బీసీల అభివృద్ధికి సంక్షేమానికి 60 వేల కోట్లు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు .ప్రతి మండలంలో వృత్తి బజార్ పేరుతో 50 దుకాణాల కాంప్లెక్స్ లు నిర్మాణం చేసి చేతువృత్తుల వారికి ఇస్తామన్న వాగ్దానం ఇంకెప్పుడు అమలు జరుపుతారన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రొఫెసర్ జయశంకర్ పేరుతో బిసి ఐక్యత భవనాలు, ప్రతి మండలంలో బీసీలకు ఒక కొత్త ప్రభుత్వ గురుకులవిద్యాలయం ఏర్పాటు చేయడం, బిసి విద్యార్థులకు అందరికీ మొత్తం ఫీజు రియంబర్స్మెంట్, వృత్తిదారుల సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహణ ఆర్థిక వనరులు సమకూర్చడం, చేనేత గీత కార్మికులకు ఇస్తున్న విధంగానే చేతి వృత్తుల వారికి 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చేసిన వాగ్దానాలను అమలు పరచరా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీసీ డిక్లరేషన్ లో చేసిన వాగ్దానాలను అమలు పరిచేందుకు కార్యాచరణ ప్రకటించాలని లేనిచో బిసిల ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. బీసీలు న్యాయమైన డిమాండ్స్ సాధనకై చైతన్యంతో సంఘటితమై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.